వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూలో యాంటీ ర్యాగింగ్ పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ అన్నారు. శనివారం ఉదయం యూనివర్సిటీలో ర్యాగింగ్ పర్యవసానాలను తెలియజేసే పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ క్యాంపస్‌ను ర్యాగింగ్ రహితంగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. విద్యార్థులంతా ర్యాగింగ్ కు దూరంగా ఉండాలన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడి విద్యార్థులు తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. ర్యాగింగ్ నియంత్రణకు వర్సిటీలో ప్రత్యేక కమిటీలను నియమించడం జరిగిందన్నారు. యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ ఈ.సీ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ ను పూర్తిస్థాయిలో నిరోధించడం జరుగుతోందన్నారు.విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని,మీ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ పోస్టర్ డిజైన్, లోగో డిజైన్, వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి,యాంటీ ర్యాగింగ్ కమిటీ మెంబెర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రేస్ పార్టీని బలపరచండి :తులసిరెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కాంగ్రేస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల మేలు కోరిందని, ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వాలు రాహుకేతువులుగా దాపరించాయని మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మెన్ డా.నర్రెడ్డి తులసీరెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రొద్దుటూరు నియోజికవర్గంలోని రాజుపాళెం మండలంలో టంగుటూరు గ్రామంలో కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి చాలాకాలం కాంగ్రేస్ పార్టీ దేశాన్ని ఏలిందని, ఏనాడు ఎక్కడ ఎటువంటి ప్రజలకు నష్టం లేదన్నారు. ఈ రెండు పర్యాయాలు కేంద్రంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దురగాతాలు ప్రజలకు అర్థమైపోయిందన్నారు. ఎన్నో విధాలుగా ప్రజలను బీజేపీ వేధిస్తోందని ఇకనైనా మేల్కొని రాబోవు కాలంలో కాంగ్రేస్ పార్టీని బలోపేతం చేసి రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గాని ప్రజలకు ఏమాత్రం ఇతర పార్టీల ప్రభుత్వం వల్ల మేలు జరగదని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ పీఎమ్‌డీ నజీర్‌అహ్మద్, పట్టణ అధ్యక్షులు జీలాని బాష, సైమన్, రామాంజినేయులు, రషీద్‌ఖాన్, మౌలాలి, అమీర్, గుర్రప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కొండాపురం: జమ్మలమడుగు నియోజికవర్గంలో సాగు, త్రాగు నీరు సాధనకై భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదిన జమ్మలమడుగు నియోజికవర్గంలో చేపట్టే బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలేరి-నగరి ప్రాజెక్టులో అంతర్భాగమైన వామికొండ, చిత్రావతి, మైలవరం ఉత్తర, దక్షిణ కాలువల ద&ఆవరా నియోజికవర్గంలోని ప్రతి గ్రామానికి త్రాగునీరు, ప్రతి ఎకరానికి సాగునీరు సాధనకై చేపట్టిన బస్సు యాత్రతో పాటు సెప్టెంబర్ 16వ తేదిన కడపలో నిర్వహించే ప్రాజెక్టుల మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కరువు, వలసలు, ఆత్మహత్యల నుండి రాయలసీమ విముక్తి కావాలంటే కృష్ణా జలాల పైనే ఆధారపడాలని, కృష్ణానదిలో మిగులు జలాలపైన ఆధారపడి నిర్మిస్తున్న ప్రాజెక్టులను పాలకులు అలసత్వం విడనాడి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్‌చేశారు.

రైడ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం యర్రబల్లి, యర్రబల్లి సుగాలితాండ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం రైడ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రైడ్స్ డైరెక్టరు త్యాగరాజు నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా త్యాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల నడుమ అవినాష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న అవినాష్‌రెడ్డి భవిష్యత్‌లో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, ఆయనకు ఆయురారోగ్యాగలను ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృంం, రైడ్స్ సిబ్బంది జోసఫ్, పుష్పరాజు, భవాణి, వాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ తెరిసా 113 వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లి: ప్రపంచంలోనే అత్యద్భుతమైన అతి విలువైనటువంటి నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ఈమెను స్ఫూర్తిదాయకంగా తీసుకొని నేటి యువత సమాజంలో సేవ చేయాలని ప్రార్థించే పెదవులకన్నా సేవించే చేతులు మిన్న అనే నానుడిని సార్థకం చేయాలని నేటి యువతకు పిలుపునిచ్చారు సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జిబిఎస్ బాబు సంస్థ ప్రధాన కార్యదర్శి జనరల్ సెక్రెటరీ కవిత రాణి మాట్లాడుతూ సమాజంలో అనేక సంస్థలు అనేక విధాలుగా పనిచేస్తున్నాయి అందులో కొంతమంది యువతకు స్ఫూర్తిదాయకంగా తర్ఫీదునిస్తుంటే కొంతమంది నిరుపేదలకు సేవలం దిస్తున్నారు మరి కొంతమంది విద్యార్థులకు విద్య అందిస్తున్నారు మరి కొంతమంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి నిరక్షరాస్యులకు అక్షరాస్యత కల్పిస్తున్నారు. అందుకే ఆమెకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అత్యున్నతమైనటువంటి నోబెల్ శాంతి బహుమతి లభించింది. ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తి గా తీసుకుని ఆమె మార్గంలో ప్రయాణించి ఆమెను స్ఫూర్తిగా తీసుకొని సమాజం లో సేవ చేసి ఉన్న ఊరుకు కన్నతల్లికి మరియు మన భరతమాతకు భరత జాతికి వన్నెతెస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం సుభాషిని జనార్దన్ మరియు బోధ నేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన ఉన్నతాధికారులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లి మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శనివారం ఎస్‌ఇ రమణ, ఇఇ చంద్రశేఖర్ రెడ్డిలు తనిఖీ చేసినట్లు డీఈఈ రామచంద్రారెడ్డి, ఏఇ హరినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లె పట్టణంలోని ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ విషయాలలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ నీటిపారుల ప్రాజెక్టుల పూర్తికి నిధులు నికరజలాలు సాధనకై ఉద్యమం

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్య కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమలో నీటి పారుదలా ప్రాజక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించి కరువు నుండి శాశ్వతంగా విముక్తి చేసి తన తండ్రి ఆశయాలను నెరవేరుస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలనలో ఒక్క ప్రాజక్టు కూడా పూర్తి చేసి అదనంగా ఒక్క ఎకరా ఆయకట్టుకు నీరు అందించలేకపోయారు. రాయలసీమ ప్రాజక్టులు పూర్తి చేయకపోగా కేంద్రంలో ఉన్న బిజెపి రాయలసీమ రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నా పల్లెత్తు మాట మాట్లాడటం లేదు. వ్యక్తిగత ప్రయోజనాలకోసం రాయలసీమ ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నాడు. స్వాతంత్ర్యానికి పూర్వం ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి భాష ప్రాతిపదికన రాష్ట్రాల సాధనకోసం సాగిన ఆంధ్ర రాష్ట్రసాధనోద్యమంలో రాయలసీమ ప్రజానీకం పాల్గొనాలంటే రాయలసీమకు రాష్ట్ర రాజధాని, కృష్ణానీటి కేటాయింపుల్లో ప్రాధాన్యత కల్పించాలని 1937లో పెద్దమనుషులు చేసుకున్న శ్రీబాగ్ ఒడంబడిక అమలుకు నోచుకోలేదన్నారు. రైతాంగం గ్రామాలు విడిచి కొచ్చిన్, ముంబై, చెన్నై, గల్ఫ్ దేశాలకు వలసపోతున్నారు. చేసిన అప్పులు తీర్చలేక అధికవడ్డీవ్యాపారుల వేదింపులు తాలలేక అవమానభారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాయలసీమకు పశ్చిమాన తుంగభద్ర, ఉత్తరాన కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ పారుతుంటే కళ్ళారా చూస్తూ నీటిని వినియోగించుకోలేని స్థితిలో ఉన్నాము. ఏ ప్రాంతమయినా నీళ్ళు ఉంటే - అభివృద్ధి, అభివృద్ధి ఉంటే - సంస్కృతి అన్న సత్యాన్ని ప్రజానికానికి తెలయజేసి దగాపడ్డ వెనకబడ్డ కరువుసీమకు కృష్ణా జిలాల మళ్లింపే ఏకైక శరణ్యమని నిశ్చయించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో 1970 - 1990 రెండు దశాబ్దాల పాటు చేపట్టిన వీరోచిత పోరాటాలకు నాటి పాలక ప్రభుత్వాలు నీటి పారుదల ప్రాజక్టులకు శంఖుస్థాపన చేశారు. 38 టియంసిల సామర్థ్యంతో 3లక్షల 25వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించాలన్న లక్ష్యంతో 1988 నవంబరు 19న గాలేరు నగరి సుజల స్రవంతికి, 40 టియంసిల సామర్థ్యంతో 6.02లక్షల ఎకరాలకు సాగునీరు, 33లక్షల మందికి త్రాగునీరు అందించేందుకు 1989లో హంద్రీనీవా, 59 టియంసిల సామర్థ్యంతో 5లక్షల 75 వేల ఎకరాలకు సాగునీరు, నీకు 1983 ఏప్రిల్ 27న తెలుగుగంగ ప్రాజక్టు, కృష్ణానీటిలో 39.9 టియంసిలు నికర జలాలు కలిగిన కె.సి కెనాల్ చివరి ఆయకట్టు స్థిరీకరణకోసం 2008లో డిసెంబర్ 23న 2. 95 టియంసిల సామర్థ్యంతో రాజోలి, 0.80 టియంసిల జొలదరాశికి శంఖుస్థాపన చేయబడ్డాయి కానీ నిధుల కేటాయింపుల్లోపాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజక్టులు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల అంచనావ్యయం అమాంతం పెరిగిపోవడమే కాకుండా 2000 సం.రం వరకూ అమలులో ఉన్న భచావత్ ట్రిబ్యునల్ కేటాయింపుల్లో నికర జలాలకు నోచుకోలేకపోయాయి. నీటి పారుదలా ప్రాజక్టులపై మరోమారు ఉద్యమానికి రాయలసీమ రైతాంగం పూనుకోవడంతో ప్రాజక్ట్ పనుల్లో పురోగతి సాధించినప్పటికీ ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసి, పంటకాల్వల ద్వారా ఆయకట్టును అభివృద్ధి చేయడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయి. 2004లో మరోసారి నీటి వివాధాలపై ఏర్పాటయిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మిగులు జాలలను కూడా లెక్కగట్టి రాయలసీమ నీటిపారుదల ప్రాజక్టులపై మరణశాసనం చేసింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుపై మన రాష్ట్రం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటీషన్ విచారణలో ఉండగానే బచావత్ ట్రిబ్యునల్ తీర్పుకు విరుద్ధంగా కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన ఎగువ భద్ర ప్రాజక్టు ఎత్తిపోతల పథకానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ హోదా కల్పించడంతో పాటు ప్రస్తుత కేంద్ర బడ్జెట్ కేటాయింపులు చేసి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు యధావిధిగా అమలు చేయాలని కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసి సీమ పట్ల బిజెపి వైఖరి బయటపెట్టింది. కృష్ణానీటిలో 75% నీటి లభ్యత ఆధారంగా మొత్తం 2130 టియంసిలుగా లెక్కగట్టి కె.సి కెనాల్కు 39.9 టియంసిలు, తుంగభద్ర లో లెవెల్ కెనాలు 29.5 టియంసిలు, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ కు 32.5 టియంసిలు, బైరవాని తిప్ప 4.9 టియంసిలు, గాజుల దిన్నె 2.0 టియంసిలు, మైనర్ ఇర్రిగేషన్కు 13.9 టియంసిలు మొత్తం 122.7 టియంసిలు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాష్ట్రానికి కేటాయించిన నీటిలో కె.సి కెనాల్ ఆధునీకరణ ద్వారా 11 టియంసిలు, పునరుత్పత్తి ద్వారా 8 టియంసిలు కలిపి మొత్తం 19 టియంసిలు శ్రీశైలం కుడి కాల్వ (ఎస్.ఆర్.బి.సి)కి కేటాయించింది. తుంగభద్ర నుండి కె.సి కెనాలు రావాల్సిన 10 టియంసిలు పెన్నా అహోబిళం (పి.ఏ.బి.ఆర్) కు కేటాయించి అందుకు బదులుగా శ్రీశైలం నుండి 10 టియంసిలు పోతిరెడ్డిపాడు ద్వారా చివరి ఆయకట్టుకు అందించాలని సర్దుబాటు చేసింది. శ్రీశైలం కనీస నీటిమట్టం 854 అడుగులకు వస్తే కాని రాయలసీమకు నీటిని తరలించే ముఖద్వారం పోతిరెడ్డిపాడుకు నీరందదు, శ్రీశైలం కనీసనీటిట్టం 834 అడుగులకు రాకముందే విద్యుత్ అవసరాల పేరుతో అటు తెలంగాణా, ఇటు ఏపి ప్రభుత్వాలు నీటిని తోడేసుకుపోతున్నాయి. తుంగ భద్ర హెచ్ఎల్సి, ఎల్ఎల్ఎ నుండి రావాల్సిన నికర జలాలు, శ్రీశైలం నుండి రావాల్సిన నికర జలాలు రావడమే గగణంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో మిగులు జలాలు అందుతాయన్న గ్యారెంటీ నేటి పాలక ప్రభుత్వాలు కల్పించడంలేదు. రాయలసీమ ప్రాజెక్టుల నీటి అవసరాలకు తగ్గట్టు నిర్మాణం లేదని అందుకోసం చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం అవరోదాలతో అర్ధాంతరంగా ఆగిపోయింది. రాయలసీమ ప్రజల చిరకాల కాంక్ష సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల నిర్మాణం ఆచరణలో నిర్మాణానికి నోచుకోవడంలేదు అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు నికరజలాలు సాధనే లక్ష్యంగా ఉద్యమానికి సమాజం అవుతున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే సి బాదుల్లా, బందేల ఓబయ్య ఎస్కే మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప : ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి విద్యార్థి సంక్షేమ ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వము ప్రాథమిక విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మైదుకూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదుకూరు పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా కానుక, అమ్మఒడి, టాబ్స్, డిజిటల్ విద్యా విధానం, గోరుముద్ద లో గుడ్లు, చిక్కీలు, రాగి జావా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. మనబడి నాడు నేడులో భాగంగా ఫేస్-1,2,2ఎ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువులను కల్పించడంతోపాటు అదనపు తరగతి గదులు, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు దేస్కులు వంటి వాటిని పాఠశాలలకు మనబడి నాడు నేడు ద్వారా అందడం జరిగింది అని పేర్కొన్నారు. డిజిటల్ విద్యా విధానంలో గత సంవత్సరంలో 8వ తరగతి విద్యార్థులకు బైజ్యూస్ ద్వారా విద్యా విధానాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్య పై ప్రత్యేక శ్రద్ధతో 6 నుండి 14 సంవత్సరాలలోపు ప్రతి విద్యార్థి పాఠశాల విద్య పూర్తి చేయాలని లక్ష్యంతో బడిబయట పిల్లల సర్వేను ప్రత్యేకంగా చేపట్టి వాటిని బడిలో చేర్పించే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి రుచికరమైన జగనన్న గోరుముద్దలను విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు మండల విద్యాశాఖ అధికారి పద్మలత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని కాపాడండి- దేశాన్ని రక్షించండి

సీపీఐ రాష్ట్ర బస్సు జాతకు ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగర సమితి సభ్యులతో కలిసి సిపిఐ రాష్ట్ర బస్సు జాత 30వ తారీఖున కడపకు రానున్న సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వలరాజు మాట్లాడుతూ ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ నేతృత్వంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్త బస్సు జాతకు కడప జిల్లా విద్యార్థులు పూర్తి సంఘీభావం మద్దతు తెలుపుతున్నామన్నారు. ఇవాళ బిజెపి ప్రభుత్వం దేశంలో ఫాసిస్ట్ భావజాలానికి బ్లూ ప్రింట్ అయిన నూతన విద్యా విధానంను తీసుకువచ్చి విద్యను పూర్తిగా కాషాయకరణను మార్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పడిందని దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులలో విద్యార్థి నాయకులుగా ఉన్నటువంటి భగత్ సింగ్ చరిత్రను విద్యార్థుల పాఠాలు నుంచి తీసివేసి దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొనకుండా బ్రిటిష్ వారికి వత్తాసుగా పనిచేసిన సావర్కర్ చరిత్రను పాఠ్యాంశాల్లో తీసుకురావడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని జీవో117 తక్షణమే ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రేషన్ బియ్యం ఇంటి దగ్గరికి ఇస్తూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను మాత్రం మూడు నుండి ఐదు కిలోమీటర్ల దూరం పంపించడం చాలా బాధాకరం అన్నారు తక్షణమే జీవో నెంబర్ 117కు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమ్మ ఒడి పేరుతో విద్యార్థులకు ప్రతి సంవత్సరం కూడా కోతలు విధిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంటీ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం ఎప్పుడు చేస్తారు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించి రాష్ట్ర ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారు, ప్రధానంగా ప్రభుత్వ ఎంబీబీఎస్ మెడికల్ కళాశాల సీట్లు అమ్ముకుంటూ దగా కోరు ప్రభుత్వంగా చలామని అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి పోరాటాల ద్వారా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి కె.శివశంకర్, నగర ఉపాధ్యక్షులు ఆఖిరా నందన్, వంశీ, అశోక్, నగర నాయకులు మల్లి, రామ్ పాల్గొన్నారు.

కలియుగ వెంకటేశ్వరుడికి పాలాభిషేకం

విశాలాంధ్ర-సుండుపల్లె : శ్రావణమాసం శనివారం సందర్భంగా వెంకటేశ్వర స్వామికి పాలాభిషేకం అర్చనలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు అమ్రూ నాయక్ తెలిపారు. మారుమూల గిరిజన గ్రామమైన ఆరోగ్యపురం పరికిబండలో వెలసి ఉన్న శ్రీ కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకంలు నిర్వహించారు. శనివారం ఆలయం శుద్ధి చేసి ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి పూజలు నిర్వహించారు. బట్టల షాపు వారు జ్యోతి నరసింహారావు కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి 2000 రూపాయల విరాళాన్ని అందజేశారు. కళావతి టీచర్ కృష్ణా నాయక్ భక్తులు ప్రసాదం పంచేందుకు రెండు స్టీలు బకెట్లను ఆలయానికి విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా దాతల సహాయం మరువలేనిదని ఇంకా దాతలు సహాయ సహకారాలు అందించాలని అర్చకులు కోరారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మహోన్నత మానవతా మూర్తి మదర్‌థెరిసా

విశాలాంధ్ర-పులివెందుల: మహోన్నత మానవతా మూర్తి మదర్‌థెరిసా అని నాగార్జున ఎక్సలెన్సు ఉన్నత పాఠశాల కరస్పాడెంటు కుమార్, స్నేహితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజులు కొనియాడారు. స్థానిక ఎక్సలెన్సు పాఠశాలలో శనివారం భారతరత్న, నోబెల్ ప్రధాత,సేవా మాతృ మూర్తి మదర్ థెరిస్సా 113 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కుమార్ మాట్లాడుతూ తోటివారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్నే త్యజించిన మహనీయురాలన్నారు.

వికలాంగుల నెట్‌వర్క్ కార్యాలయంలో..

స్థానిక వికలాంగుల నెట్‌వర్క్ కార్యాలయంలో శనివారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా పులివెందుల పట్టణం పరిధిలో ఉన్న వికలాంగులు గుర్తించి వారికి ఏటీఎన్‌హెచ్‌పసీఎస్ అధినేత్రి భవ్య దొండ్లవాగు నిత్యవసర సరుకులు అందజేసి వారికి అన్ని విధాలుగా తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్కింగ్ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథ రెడ్డి, పులివెందుల నాయిబ్రాహ్మణ నాయకులు వెల్పుల జగన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో...

వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం నోబెల్ ప్రధాత, సేవా మాతృమూర్తి మదర్‌థెరిసా 113 జయంతి వేడకలను కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ మదర్‌థెరిసా మహోన్నతమై మానవతా మూర్తి అన్నారు. సామాజిక సేవల్లో ప్రార్థించే పెదవులు కన్నా సాయపడే చేతులు మిన్న అని థెరాసి నిరూపించారన్నారు.

ల్యాబ్ రోటరీ తనిఖీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలంల్లపురెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ రోటరీని మలేరియా సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య శనివారం తనిఖీ చేశారు. ఈ సంర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ ను ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు మలేరియా కేసులు ఏమైనా నమోదు వివరాలు తెలుసుకున్నారు. సిద్దయ్య మాట్లడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయి కాబట్టి నీరు నిల్వల వల్ల దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. దోమకాటు వలన మలేరియా. డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయి కాబట్టి ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ద్వారా గ్రామాలలో అవగాహనా కల్పించి గ్రామాలలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో నీటి తొట్టెలలో అబేట్ పిచికారి చేస్తున్నామని వెల్లడించారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర- పులివెందుల: పట్టణ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడి నందు శ్రావణ మాసం పురస్కరించుకుని కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో శనివారం ు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మెన్ వరప్రసాద్, డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి కౌన్సిలర్ కోడి రమణ లక్ష రూపాయల నగదు విరాళంగా వైఎస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ వారికి అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, వైఎస్సార్సీపీ నాయకులు సిద్దయ్య, నిమ్మకాయల శ్రీను, కోడి రమణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వర సిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వర సిద్ధ వినాయకుడు ఎక్కడ ఉంటాడో అక్కడ ఐశ్వర్యాలు ఉంటాయని పలువురు ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. శనివారం కడప నగరంలోని రామరాజు పల్లెలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్టకు వచ్చేసినటువంటి టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి, నందిలం అనిల్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు రామరాజు పల్లి లో వెలసిన వరసిద్ధి వినాయక స్వామి భక్తుల నమ్మకాలు పెంచి ఇక్కడ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ ప్రజలు కోరికలు తీర్చే దేవుడుగా వెలసిల్లాలని వెలసిలాలని వారి కోరారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పలువురికి అన్నదాన కార్యక్రమం చేశారు. వర సిద్ధి వినాయకుని భక్తులందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పద్మశాలీలు సంఘ బైలా ప్రకారమే నడుచుకోవాలి

పద్మశాలి నాయకులు వెంకట సుబ్బరాయుడు దొంతు తిరుపతయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పద్మశాలీలు సంఘ బైల ప్రకారం నడుచుకోకుండా సంస్థను విస్మరించి సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని పద్మశాలి సంఘం నాయకులు వెంకట సుబ్బరాయుడు, దొంతు తిరుపతయ్యలు పేర్కొన్నారు. శనివారం వైయస్సార్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చెప్పు 1998లో పద్మశాలి సేవా సంఘం స్థాపించామన్నారు. అప్పటినుండి ఆరు మంది స్థల దాతలతో 20010 మంది సభ్యుల సహకారంతో పద్మశాలి సేవా సంఘాన్ని బలోపేతం చేసామన్నారు. ఇటీవల కొందరు అక్రమార్జనకు పాల్పడుతూ కళ్యాణమండపం నిర్మించిన అక్కడ వచ్చే నిధులను సొంతంగా ఖర్చు చేసుకుంటూ పద్మశాలి సంఘానికి ద్రోహం తలపెడుతున్నారన్నారు. పద్మశాలి కళ్యాణ మండపంలో వచ్చే నిధులు దుర్వినియోగం చేస్తున్నారన్నారు అట్టి వారిపై చర్యలు తీసుకొని పద్మశాలి సంఘానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ విషయంపై ఉన్నతాధికారులను కలిసి వివరించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా పద్మశాలి సేవా సంఘం వారు అందరిని కలుపుకొని పోయి అందరికీ న్యాయం జరిగేలా నిధులు ఖర్చు చేయాలన్నారు. ఈ కళ్యాణ మండపం వచ్చే నిధులను సొంత నిధులుగా వాడుకుంటున్న అవ్వారు. వెంకటసుబ్బయ్య అతను అనుచరులపై చర్యలు తీసుకొని సంఘానికి న్యాయం జరిగేలా చూడా లన్నారు. ఈ కార్యక్రమంలో సోము రామచంద్రరావు, చొప్ప రాధా కృష్ణ, పొట్ట ఆనంద్, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడును కలిసిన లక్ష్మీ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడును కడప నియోజకవర్గ సీనియర్ నాయకులు అల్లంఖాన్‌పల్లె లక్ష్మీ రెడ్డి కుటుంబ సభ్యులు శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో కలిసి కడప నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను చర్చించడం జరిగింది. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు రాష్ట్రంలో ప్రజలు వైసిపి ప్రభుత్వంతో విసిగిపోయారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి భూకబ్జాలు ఎక్కువ అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ సంక్షేమాల పేరుతో రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలే విధంగా ఉందన్నారు. ఒకపక్క సంక్షేమం ఇస్తున్నట్లు చూపుతూ మరోపక్క రాష్ట్ర సంపాదన దోచేస్తున్నారని అన్నారు. ఇచ్చేది గోరంత దోచేది కొండంత అనే విధంగా రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందని తెలిపారు. ఇప్పటికీ తల్లుల ఖాతాల్లో అమ్మఒడి పడక బ్యాంకుల చుట్టూ సచివాలయాలు చుట్టూ ప్రజలు తిరుగుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో టమోటా, నిత్యవసర సరుకులు ప్రజలకు అందనంత దూరంగా వెళుతున్నాయని కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ మన్మోహన్ రెడ్డి, నాయకులు ఆర్.జయరామిరెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:ఎస్పీ

విశాలాంధ్ర-కడప : సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా అమాయకులను మోసగిస్తూ నగదు కాజేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి అన్బురాజన్ పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో వాట్సాప్ కాల్స్ ద్వారా అధికంగా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడి అమాయకుల నుండి రూ.లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. వాట్సాప్ కాల్స్ ద్వారా హనీ ట్రాప్ ఇతర సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని ఎస్పీ తెలిపారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో అత్యధికంగా వాట్సాప్ కాల్స్ ద్వారా పలువురు తాము మోసపోయినట్లు ఫిర్యాదు చేస్తున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆన్ లైన్ షాపింగ్ సైట్ల పేరిట మొదటగా సైబర్ నేరగాళ్లు ఆ వ్యక్తికి కొరియర్ పోస్టు ద్వారా పాంప్లెట్ రూపంలో ఉన్న ఒక పేపర్‌ను పంపిస్తారు. మీరు ఒక బహుమతి గెలుచుకున్నారు, మీకు ఏ బహుమతి వచ్చిందో తెలుసుకోవడం కోసం ఈ స్క్రాచ్ కార్డును స్క్రాచ్ చేయండి అంటూ ఉంటుంది. ఆ వ్యక్తి ఆ స్క్రాచ్ కార్డు ను స్క్రాచ్ చేయగానే అందులో ఒక కారు గెలుపొందినట్లు ఉంటుంది, మీరు ఈ బహుమతిని పొందటం కోసం ఈ క్రింది నంబర్‌ను సంప్రదించగలరు అంటూ అందులో ఒక నెంబర్ ఇస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆ వ్యక్తి ఆ నంబర్ ను సంప్రదించిన తర్వాత బాధితుని నుండి రిజిస్ట్రేషన్ ఫీజు, ప్రాసెసింగ్ ఫీజు, డెలివరి చార్జీలు, జిఎస్టీ కట్టాలని మాయమాటలు చెప్పి రూ. లక్షల్లో నగదు ట్రాన్స్‌ఫర్ చేయించుకుని మోసం చేస్తారని ఎస్పీ తెలిపారు. అటువంటి మోసపూరితమైన వాటిని నమ్మవద్దని ఎస్పీ ప్రజలకు సూచించారు.

సిపిఐ బస్సు యాత్రను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-కడప రూరల్ : సిపిఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కార్మికులకు ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని రక్షించుకుందాం! దేశాన్ని కాపాడుకుందాం!! అని సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రలో భాగంగా 30, 31 కడప జిల్లాలో సిపిఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కడప నగరంలోని ఏఐటీయూసీ ఆఫీసులో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి. వేణుగోపాల్, అధ్యక్షతన జరిగింది. రాష్ట్రాన్ని రక్షించుకున్న దేశాన్ని కాపాడుకుందాం నినాదంతో సిపిఐ బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఈనెల 30, 31 తారీకుల్లో కడప జిల్లాలో బస్సు యాత్రను జయప్రదం చేయాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు శ్రీరాములు, ఉద్దె. మద్దిలేటి, జిల్లా ఉపాధ్యక్షుడు చాంద్ బాషా, జిల్లా కౌన్సిల్ సభ్యుడు. చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ కాలువ పరిసరాలను శుభ్రపరిచిన ఎన్‌సిసి క్యాడెట్లు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భూమిపై నీటి మనుగడ లేనిదే మానవుని మనుగడ లేదని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రధాన ఆచార్యులు డాక్టర్.జి. రవీంద్రనాథ్ అన్నారు. శనివారం కళాశాల ఎన్.సి.సి క్యాడెట్లచే కృష్ణ కాలువ పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డా. నీలయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తమ చుట్టూ ఉన్న పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ఉన్నదన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలోని పేపర్లు ప్లాస్టిక్ వస్తువులు మొదలైన వాటిని మురుగు కాలవల్లో పారవేయకుండా చెత్త డబ్బాలలో వేయడం ద్వారా మురుగు సక్రమంగా ప్రవహించి దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ మహేష్,క్యాడెట్లు పాల్గొన్నారు.

నేత్రదానం చేసిన నాగముని రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని మైత్రి లేఅవుట్‌లో నివాసం ఉంటున్న కణాల నాగముని రెడ్డి (68 సంవత్సరాలు) శనివారం నేత్రదానం చేశారు. నాగమునిరెడ్డి భార్య సరోజమ్మ, కుమారుడు సుధీర్ రెడ్డి, తమ్ముడు రామసుబ్బారెడ్డిలు నేత్ర దానానికి అంగీకారిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతుని ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలసి పోయే నేత్రాలు దానం చేయడం వలన కుటుంబం లోని వ్యక్తి మరణించిన తరువాత కూడా ఈ లోకాన్ని చూసే అవకాశంతో పాటు అంధత్వం తో బాధపడుతూ ఈ లోకాన్ని చూడలేని ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించే మహోత్కార్యమని, మనిషికి దేవుడు ఇచ్చిన వరమని తెలిపారు, కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరైనా మరణించిన తరువాత నేత్రదానం చేయదలచుకున్న వారు 9966509364 లేదా 7093204537 లకి సమాచారం ఇచ్చినట్లు అయితే ఇంటి వద్దకే వచ్చి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరిస్తామన్నారు. అంధ రహిత సమాజం కోసం ప్రతి కుటుంబం ఈ నేత్రదానాన్ని కుటుంబ సంప్రదాయం గా అలవరచుకోవాలని కోరారు. నేత్రదానానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం సభ్యులు అభినందనలు తెలిపారు.

టిటిడి పాలకవర్గ సభ్యులుగా సిద్ధవటం యానాదయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామికి సేవ చేసుకునే భాగ్యం కలగడం అదృష్టంగా, సుకృతంగా భావిస్తున్నానని తిరుమల తిరుపతి దేవస్థాన పాలకవర్గ సభ్యులు సిద్ధవటం యానాదయ్య తెలిపారు. శనివారం కడప నగరంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళు లర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో టీటీడీ పాలకవర్గ సభ్యులు సిద్ధవటం యానాదయ్య మాట్లాడారు. టీటీడీ పాలకవర్గ సభ్యులుగా నాకు అవకాశం కల్పించినందుకు సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి. అంజాద్ బాష, కడప ఎంపీ వైఎస్. అవినాష్ రెడ్డి, మేయర్ కె.సురేష్ బాబు, ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డికి, వైకాపా కేంద్ర కార్యాలయం పార్టీ పర్యవేక్షకులు లేళ్ల అప్పిరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యునిగా మొదటిసారిగా నాయీ బ్రాహ్మణులకు జగన్ ప్రభుత్వం అవకాశం కల్పించిందని కొనియాడారు. ఈ అవకాశం నాకు రావడం గొప్ప వరంగా భావిస్తున్నానని చెప్పారు.

దేశ భక్తిని పెంపొందించేందుకే నా భూమి-నా దేశం:ఎంపిపి

విశాలాంధ్ర - చెన్నూరు : దేశ భక్తిని పెంపొందించేందుకే నా భూమి నా దేశం కార్యక్రమన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఎంపీపీ ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ జన్మ నిచ్చిన నేల తల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేల చేపట్టిన నా మట్టి నా దేశం కార్యక్రమం ఎంతో మహోన్నతమైందన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో కొంతవరకైనా దేశభక్తిని పెంపొందించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

అందుబాటులోకి ఏజీఎం డయాగ్నో ల్యాబ్ సేవలు: ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మద్దిలేటి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని మరియాపురం బిల్డప్ దగ్గర ఏజీఎం డయాగ్నో ల్యాబ్‌ను అల్లూరి మహేష్ బాబు శనివారం స్థాపించడం చాలా శుభ పరిణామం అని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మద్దిలేటి అన్నారు. ఏటీఎం ల్యాబ్ సేవలు మరియాపురం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అల్లూరి మహేష్ బాబు దినదిన అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం ఏజీఎం డయాగ్నో ల్యాబ్ ప్రొప్రైటర్ అల్లూరి మహేష్ బాబు మాట్లాడుతూ రక్త మల మూత్రం, గళ్ళ, విశ్లేషణ కంప్యూటర్ సహాయంతో చేపడునన్నారు. అలాగే షేర్ సిం సిక్స్ కేఎక్స్ 21, ఈఆర్‌బిఏ, సిఈఎం, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ ప్రొఫైల్, ఎక్స్రే, డిజిటల్ ఈసీజీ, బిపిఎల్ ముఖ్యంగా ఇక్కడ విదేశాలకు వెళ్లే వారికి హెచ్ఐవి, హెచ్బిఎస్ఎజి, హెచ్‌సివి థైరాయిడ్ ఆర్థరైటిస్ కలెక్షన్ సెంటర్ బయోలైన్ వారిచే హార్మోని టెస్ట్ మొదలగు పరీక్షలు చేపడునన్నారు. బ్లడ్ హెూమ్ కలెక్షన్ చేసి ఇవ్వబడును అన్నారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి, శోభన్, బుజ్జి, ఇబ్రాయిల్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోంది:అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దేశంలో ఎన్నడు జరగలేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి అంజాద్‌భాష పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సాధారణ నిధుల నుండి స్థానిక అక్కయ్య పల్లె పరిధిలో పార్కు, ఐటిఐ సర్కిల్ వద్ద గాంధీ పార్కు, బాలాజీ నగర్‌లోని హిందూ స్మశానవాటికల అభివృద్ధి పనులకు ఉపముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెమ్మమియా పేట ప్రాంతంలో సుమారు 2 కోట్ల వ్యయంతో ఒక పార్కును ప్రారంభించామని కడప నగరాభివృద్ధిలో భాగంగానే కడప నగరంలో ఒక ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించుటకు, ఐడిల్ ఉన్న ప్రాంతాలను, ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అయిన తర్వాత ఫ్లై ఓవర్ క్రింద ప్రాంతములు ఉపయోగకరంగా ఉండేందుకు నగరంలో ఐదు లేక ఆరు పార్కులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 44వ డివిజన్ పరిధిలో గాంధీ విగ్రహం వద్ద రూ. 13.35 లక్షల వ్యయంతో గాంధీ పార్కును ప్రజల కోసం తీర్చిదిద్దాలని ఆలోచనతో అభివృద్ధి చేసి ప్రారంభించడం జరిగిందని అన్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో కడప నగరంలో 2000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. తొలుత మున్సిపల్ కార్పొరేషన్ 15వ ఆర్థిక సాధారణ నిధుల నుండి చెమ్మనియాపేట పరిధిలో రూ.1కోటి 60 లక్షల వ్యయంతో పార్కును, ఐటిఐ సర్కిల్ వద్ద నున్న గాంధీ పార్క్‌కు రూ. 13.35 లక్షల అభివృద్ధి, నగరంలోని బాలాజీ నగర్ లో రూ.20.42 లక్షలతో హిందూ స్మశాన వాటిక లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, వైసీపీ సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, స్థానిక కార్పొరేటర్లు వి.హేమలత, వి. రామకృష్ణారెడ్డి, షేక్ మొహమ్మద్ షఫీ, పాక సురేష్ బండి ప్రసాద్, సూర్యనారాయణ, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జమాల్ బాషా, సిహెచ్ సునీల్ కుమార్, మున్సిపల్ ఎస్ఈ రత్నాల రాజు, డిఈ అబిద్‌బాషా, ఏఈ దిల్షాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండల పరిధిలో శనివారం తిప్పిరెడ్డిపల్లి ఆదిరెడ్డిపల్లి గ్రామ సముదాయంలో బోర్ వెల్, వైయస్సార్ విలేజి హెల్త్ క్లినిక్, సచివాలయం భవనాన్ని ప్రారంభించిన మైదుకూరు ఎమ్మెల్యే రఘురామి రెడ్డి, ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు నాయకులు పి ఆర్ డిపార్ట్మెంట్ సలహాదారు నాగార్జున రెడ్డి వ్యవసాయ సలహాదారు తిరుపాల్ రెడ్డి మైదుకూరు మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మార్కెట్ యాడ్ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, మైదుకూరు మండలం కన్వీనర్ ప్రసాద్, సిండికేట్ బ్యాంక్ చైర్మన్ సుధాకర్, జడ్పీటీసీ సుబ్బారెడ్డి, ఎంపీపీ థామస్, వైస్ఎంపీపీ రఘు రామి రెడ్డి, సర్పంచ్ బండి నాగేంద్ర వీరమల్ల సాంబ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన బోర్ వెల్ కు 3 లక్షల 50 వేల రూపాయలు సీసీ రోడ్ కు 5 లక్షలు సచివాలయం సముదాయంకు 80 లక్షలు రూపాయలతో అభివృద్ధి కార్యక్రమలు చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సచివాలయం కాంపౌండ్ కు పది లక్షలు శాంక్షన్ చేశారు. సర్పంచ్ నాగేంద్ర మాట్లాడుతూ మా గ్రామం లో జగనన్న నవరత్నాలు కాకుండా దాదాపు రెండు కోట్ల రూపాయలతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు మా ఎమ్మెల్యే సహకారతో చేసాము ఇంకా మేము మా గ్రామంను ఆదర్శ గ్రామంగా తీర్చాదిద్దాడానికి మేము మెయిన్ రోడ్ నుండి కొత్తపల్లి కి ఒక లక్ష 50 వేల రూపాయలతో వీధి లైట్స్ ను ఏర్పాటు చేస్తా అని సర్పంచ్ తెలియచేసారు.కానీ కొందరు టీడీపీ నాయకులు ఏమి అభివృద్ధి గ్రామాలలో చెయ్యడం లేదు అన్నటున్నారు.వాళ్లకు మేము కటించిన సచివాలయం లు సీసీ రోడ్ లు న్యూ బోర్ వెల్ లు కొత్త వీధి దీపాలు చెరువు పనులు నాడు నేడు స్కూల్ పనులు కనపడటం లేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మండల అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమర్థవంతమైన బోధనకు సాంకేతికత తోడ్పాటు

విశాలాంధ్ర -పోరుమామిళ్ల : స్మార్ట్ టి.వి, ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్స్ ద్వారా బోధన విద్య రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తుందని ఉపాధ్యాయుడు మహమ్మద్ యాసిన్ అన్నారు. పోరుమామిళ్ల మండలంలోని సుంకేసుల పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో స్మార్ట్ టి వి. ఉపయోగించి బోధించడం వల్ల విద్యార్థులు కష్టమైన భావనలను సైతం ఆహ్లాదకరంగా నేర్చుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగ ప్రభుత్వ పాఠశాలలకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్స్ ఇచ్చి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్పొరేట్ పాఠశాలలలోసైతం అందుబాటులో లేనిస్మార్ట్ ,ఇంటరాక్టివ్ పానెల్స్ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని, పేదవిద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరి సద్వినియోగం చేసుకోవాలని యాసిన్ పిలుపునిచ్చారు.

తక్కువ పెట్టుబడితో చిన్న తరహా పారిశ్రామికవేత్తలు కావచ్చు

వైవియు ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్

విశాలాంధ్ర- కడప వైవీయూ : తక్కువ పెట్టుబడితో పుట్టగొడుగుల పెంపకం చిన్న తరహా పారిశ్రామికవేత్తగా ఎదగవచ్చని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. వైవీయూ డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ మష్రూమ్ కల్టివేషన్ సెంటర్ సమన్వయకర్త ఆచార్య చద్రమతి శంకర్ ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకం పై నాగార్జున మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జొన్న విత్తనాల పుట్టగొడుగుల విత్తనాలు ఎలా తయారు చేస్తారు, వాటి పెంపకానికి గడ్డి, బెడ్ ప్రిపరేషన్, గురించి ప్రయోగాత్మకంగా మరియు థిరాటికల్ గా వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమానికి హాజరైన ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ మష్రూమ్ కల్టివేషన్ మంచి ఆదాయం వనరు అని, గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఈ వ్యాపారం చేయవచ్చు అన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య చంద్రమతి శంకర్ మాట్లాడుతూ నాణ్యమైన పుట్టగొడుగులకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు. అనంతరం అతిథులు వీసీ చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ సిబ్బంది దిలీప్ పాల్గొన్నారు.

మదర్ తెరీస్సా చిత్ర పటాన్ని అందచేసిన విద్యార్థులు

విశాలాంధ్ర-సిద్ధవటం : మండల కేంద్రమైన సిద్ధవటం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి సిద్దవటంకు చెందిన పూర్వపు విద్యార్థులు మదర్ థెరీస్సా చిత్ర పటాన్ని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ మధుశేఖర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము సిద్ధవటం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85 సంవత్సరంలో 10 వ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులమన్నారు. శనివారం మదర్ థెరీస్సా జయంతి సందర్భంగా ఇక్కడ నూతన ఆసుపత్రికి ఆమె చిత్రపటాన్ని అందజేశామని వారు తెలిపారు.

సెప్టెంబర్ 1న సిద్దవటం మండల పరిషత్

సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జవహర్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దవటం మండల సర్వసభ్య సమావేశంను సెప్టెంబర్ 1వ తేదీన ఉదయం 10.00 గంటలకు వెలుగు కార్యాలయ సభా భవనంలో, మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం, ప్రజా పంపిణీ - రెవెన్యూ కార్యక్రమాలు, విద్యుత్, పేదరిక నిర్మూలన - పొదుపు మహిళా సాధికారత, విద్య, వ్యవసాయం ఉద్యాన శాఖ, మహిళా శిశు సంరక్షణ మరియు పౌష్టికాహారం. గ్రామ సచివాలయ వ్యవస్థ, హౌసింగ్, పశువైద్యం, వైద్య- ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్యం, వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున మండల సర్వసభ్య సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. అలాగే మండలంలోని అన్నీ శాఖలకు సంబంధించి అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు ఉచిత మెగా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రామాస్ శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జిల్లా పరిషత్ హై స్కూల్ ఒంటిమిట్ట నందు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించబడుతుందని, ఊపిరితిత్తుల విభాగము, మోకాళ్ళ మార్పిడి, ఎముకలు, కీళ్ల విభాగం, జనరల్ విభాగం, డెంటల్ విభాగం సంబంధించిన వాటికి మెడికల్ క్యాంపు నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని ఒంటిమిట్ట, నందలూరు,సిద్దపట్టం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామాస్ శ్రీకర హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు.

30న కడపలో సిపిఐ రాష్ట్ర బస్సు యాత్రను

జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : "రాష్ట్రాన్ని రక్షించుకుందాం - దేశాన్ని కాపాడుకుం దాం".. నినాదంతో విశాఖలో ఈ నెల 17న ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర బస్సు యాత్ర ఈనెల 30న సాయంత్రం కడప నగరంకు వస్తున్న సందర్భంగా స్కూటర్ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకటశివ పేర్కొన్నారు. కడపలో సిపిఐ ప్రచార బస్సు జాతాను విజయవంతం చేయాలని శనివారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటశివ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బిజెపి మోడీ పాలన, నాలుగేళ్ల వైసిపి జగన్ పాలనలో ప్రభుత్వ రంగ వ్యవస్థల విధ్వంసం, జనం పై భారాలు, అధిక ధరలు, దళితులు మహిళలు మైనార్టీ వర్గాలపై దాడులు, అరాచక శక్తుల హింసా రాజకీయాలతో వికృత పాలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒడిగట్టాయని విమర్శించారు. సంక్షేమం పేరుతో ఇచ్చేది గోరంత అయితే- దోచేది కొండంతగా జగన్మోహన్ రెడ్డి పాలన ఉందన్నారు. రాజకీయ వ్యవస్థలో మతోన్మాదాన్ని చొప్పించి, దుష్ట సంప్రదాయాలను ప్రోత్సహిస్తూ చరిత్రను తిరగరాస్తు పాత రాతియుగం నాటి అనాగరిక సమాజాన్ని తీసుకొచ్చే కుట్రలు బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. దేశాన్ని కాపాడుకుందాం.. నినాదంతో చేపట్టిన బస్సు యాత్ర 30 న సాయంత్రం 4 గంటలకు విచ్చేస్తున్న సందర్భంగా రాజంపేట బైపాస్ రోడ్డు వైయస్సార్ సర్కిల్ లో యాత్ర కు స్వాగతం పలికి అక్కడ నుండి స్కూటర్ ర్యాలీగా అప్సర సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, కోటిరెడ్డి సర్కిల్, 7 రోడ్ల మీదుగా పాత కలెక్టరేట్ వరకు, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ బస్సు యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జెవి సత్యనారాయణ మూర్తి, కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు, జి.ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి జి.చంద్ర, ప్రజానాట్య మండలి రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు చంద్రానాయక్, పెంచలయ్య తదితరులు పాల్గొంటున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సావంత్ సుధాకర్, మల్లికార్జున, నాగిరెడ్డి, భాగ్యలక్ష్మి, నారాయణ, పుల్లయ్య సమితి సభ్యులు రాముడు, శివ, సుంకన్న, జాన్సన్, దేవప్ప, లక్ష్మీదేవి, సుంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన గండిక్షేత్రం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజక వర్గం చక్రాయపేట మండలం గండిక్షేత్రం భక్త జనసందోహంతో కిక్కిరిసింది. శ్రావణమాసం రెండో శనివారం కావడంతో భక్తులు స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో తరలివచ్చి వీరాంజనేయస్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో వీరాంజనేయస్వామి వారికి నాలుగు వారాలు ప్రతి శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో శనివారం భక్తులు జిల్లాతో పాటు జిల్లాయేతర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఈవో ముకుందరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

రేపు టీ.వెలమవారిపల్లెలో విగ్రహ ప్రతిష్ట



విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లి మండలంలోని టీ.వెలమవారిపల్లెలో 28వ తేది సోమవారం శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత ధ్వజస్తంభ కలశ ప్రతిష్ట మహెూత్సవం ఘనంగా నిర్వహించబడు తుందని టీ.వెలమవారిపల్లె గ్రామ పెద్దలు తెలిపారు. ఇందులో భాగంగా 26వ తేదిన చెక్కభజన, 27వ తేది ఉదయం గ్రామోత్సవం, కోలాటం, రాత్రి ఆర్కెస్ట్రా,రేలారేరేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 28వ తేది ఉదయం విగ్రహ ప్రతిష్ట,ధ్వజ ప్రతిష్ట అలాగే రాత్రి అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం జరుగునని తెలిపారు.ఐ28వ తేది ఎడ్ల బండ లాగుడు పోటీలు ఉంటాయని కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అంజన్నకు సారెడ్డి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం మారెళ్ళ మడక పంచాయతీ పరిధిలో గండి క్షేత్రంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారికి లింగాల మండలం వైసిపి కడప పార్లమెంటరీ సెక్రటరీ సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రావణమాసం రెండో శనివారం పురస్కరించుకొని . 27వ తేదీ ఆదివారం కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అవినాష్ రెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ముడియం అంకాల్ రెడ్డి, ఆలయ కమిటీ మెంబర్ గంగ భారతి పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని ముద మాల పంచాయతీలో అమగంపల్లె విచారణలోని అమల జ్యోతి కాన్వెంట్ సిస్టర్స్ ఆధ్వర్యంలో నడపబడుతున్న ప్రేమ దాన్ గృహిణి టైలరింగ్ సెంటర్ నందు గత నాలుగు నెలలుగా శిక్షణ పొంది పూర్తి చేసుకున్న 15మంది నిరుపేద మహిళలకు పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డా.గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణి చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ఎల్.ప్రసాద్‌రెడ్డి శిక్షణ పొందిన మహిళలకు అందచేశారు. ఈ సంధర్భంగా ఆవరు మాట్లాడుతూ గత 20సంవత్సరాలుగా ఎఫ్.సి.ఎన్ సంస్థ ద్వారా ఎంతో మంది మహిళలు కుట్టు శిక్షణ పొంది ఉపాధి పొందుతున్నారని, ఇవే కాకుండా తమ సంస్థ ద్వారా విద్యా, వైద్య సహాయాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమగంపల్లి విచారణ గురువులు ఫాదర్ దేవరాజు, సిస్టర్లు, శిక్షణ పొందిన మహిళలు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మదర్‌థెరిస్సా 111వ జయంతి సందర్భంగా మదర్‌థెరిస్సా దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వికాస్ విహార్ మానసిక దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో దివ్యాంగ పిల్లలకు టీ షర్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఆయన తనయుడు హర్ష్యవర్ధన్ రెడ్డిలు చేతులమీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రపంచమే మెచ్చిన అమ్మ, ఎంతో మంది పేదవారికి ఆకలి తీర్చి విద్యాబుద్ధులు నేర్పిన అమ్మ మదర్‌థెరిస్సా అన్నారు. ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి వారికి మానవత్వానికి మించిన సంపద లేదని, మనిషికి మరణం ఉంటుందని కానీ మంచితనానికి మరణం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, వికాస్ విహార్ సిబ్బంది, బాష, రాముడు, హనుమంతు, అల్తాఫ్, వెంకటసుబ్బయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురంలోని ఒక సూపర్ మార్కెట్ నందు పనిచేసే మహిళ పట్ల కొండాపురానికి చెందిన వ్యక్తి డబ్బులు అప్పు చెల్లించే విషయంలో మహిళా పని చేసే ప్రదేశంలోకి వెళ్లి ఆమెతో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా దూషించడంతో బాధితురాలు మానవహక్కుల సహాయంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

రూ.10వేల ఆర్థికసాయం

విశాలాంధ్ర -పులివెందుల: పులివెందుల పట్టణం జయమ్మకాలనీలో నివాసముంటున్న చాంద్‌బాషా కుమార్తె వివాహానికి ముస్లిం మైనార్టీ నాయకులు, మాజీ కౌన్సిలరు నూరుల్లా రూ.10వేల ఆర్థికసాయం శనివారం అందించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని తాను ఈ ఆర్థికసాయం చాంద్‌బాషా కుటుంబ సభ్యుల చేతికి అందజేసినట్లు నూరుల్లా వెల్లడించారు. అవినాష్‌రెడ్డి పుట్టినరోజును పరస్కరించుకుని పేద కుటుంబానికి తాను ఆర్థికసాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు అవినాష్‌రెడ్డి మరెన్నో ఘనంగా నిర్వహించుకోవాలని అల్లాను వేడుకున్నటు ఆవిధంగా ఆశీర్వదిస్తారని నూరుల్లా ఆకాంక్షించారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



ఓటర్ల జాబితా సర్వేకు సహకరించాలి:తహశీల్దార్

విశాలాంధ్ర-గాలివీడు: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటర్ల జాబితా పరిశీలన ,సర్వేకు సహకరించాలని తహశీల్దార్ దైవా దీనం అన్నారు. కార్యాలయంలో ఓటర్ల జాబితాకు సంబంధించి బి ఎల్ ఓ,బి ఎల్ ఏ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, నమోదుకు అన్ని రాజకీయ పార్టీలు మండల యంత్రాంగానికి సహకరిస్తూ పారదర్శక ఓటరు జాబితా తయారిలో భాగస్వామ్యం కావాలన్నారు .ఇంటింటా సర్వేతో పాటు అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేయడం, డబుల్ ఒటర్లు, చనిపోయిన వారి తొలగింపునకు దర ఖాస్తులను స్వీకరించాలని అన్నారు. బిఎల్ఓలు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ ఉన్నాడా లేదా క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని సూచించారు. వీలైనంత త్వరగా ఓటర్ల సర్వే ను పూర్తిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో డిటిలు తిమ్మారెడ్డి, రీసర్వే డిటి రెడ్డి బాబు,అర్ఐ బాలాజీ , బిఎల్ఏలు, బిఎల్ఓ, వీఆర్వో లు వివిధ శాఖల అధికారులు తదితురులు పాల్గొన్నారు.

టిటిడి చైర్మన్‌కు అభినందనలు తెలిపిన డాక్టర్ చొప్పా గంగి రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డిని నూతనంగా తిరుమల, తిరుపతి దేవస్థానం చైర్మన్ గా రెండోసారి ఎన్నికైనందుకుగాను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన ప్రముఖ అన్నమాచార్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ చొప్పా గంగి రెడ్డి. ఈ సందర్భంగా గతంలో కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా వున్నప్పుడు 108 అడుగుల అన్నమయ్య విగ్రహం ఏర్పాటుకు మరియు అన్నమయ్య థీమ్ పార్క్ నిర్మాణానికి చేసిన కృషిని ప్రశంసిస్తూ, తాళ్లపాక గ్రామానికి పూర్వ వైభవం తీసుకురావాలని, తాళ్లపాకలో అన్నమయ్య మ్యూజియం, లైబ్రరీ మరియు భక్తులకు విశ్రాంతి భవనాలు నిర్మించాలని, అలాగే తాళ్లపాక క్రాస్ రోడ్డు దగ్గర నుంచి తాళ్లపాకలోని అన్నమయ్య దేవాలయం వరకు రోడ్డును ఆధునీకరించి ప్రతి 50 మీటర్లకు ఒక పురాణ మరియు ఆధ్యాత్మిక పురుషుల శిలా విగ్రహాలను హైదరాబాదు ట్యాంక్ బండ తరహాలో ఏర్పాటు చేసి తాళ్లపాకను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని, అన్నమయ్య జయంతి, వర్ధంతి కార్య క్రమాలను మరియు శ్రీనివాస కళ్యాణం ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని గంగి రెడ్డి భూమన కరుణాకర్ రెడ్డిని కోరడం జరిగింది. ఇందుకు వెంటనే స్పందించి భూమన కరుణాకర్ రెడ్డి త్వరలో తాళ్లపాకను సందర్శిస్తామని తెలియజేశారన్నారు.

యంఎస్‌పి జిల్లా నాయకులుగా నడిమికండ్రిగ సుధాకర్ బాబు

విశాలాంధ్ర-పీలేరు: యంఎస్ పి జిల్లా నాయకులుగాపీలేరు కు చెందిన నడిమికండ్రిగ సుధాకర్ బాబు మాదిగ తంబళ్లపల్లి నియోజకవర్గ ఇంచార్జి గా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు డా.. వై .కె .విశ్వనాథ్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు అభినవ అంబేద్కర్ , బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం యంఎస్ పి జిల్లా నాయకులు నడిమి కండ్రిగ .సుధాకర్ బాబు మాదిగ తంబళ్లపల్లి నియోజకవర్గ ఇంచార్జి గా నియమిస్తున్నట్లు తెలిపారు.సుధాకర్ బాబు మాటలాడుతు ఈ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తు యంఎస్‌పిని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

- శ్రీ జె పి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం రాయచోటి పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో డా జయ ప్రకాష్ రెడ్డి చేనూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ జె పి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అధునాతన వసతులతో ఆసుపత్రి ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. పేదలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో మంచి సేవలు అందించి ప్రజా మన్ననలను పొందాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆయన వెంట కౌన్సిలర్ పల్లా రమేష్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, రామాపురం వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి (బాబు) ,సతీష్, శ్రీనివాసులు రెడ్డి, విశ్వనాథ పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-సుండుపల్లె : నేడు ఆదివారం భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని కావున సుండుపల్లె మండలంలోని మాచిరెడ్డి గారిపల్లె గ్రామంలోని చిన్నబిడికి, పెద్దబిడికి, వాయిలోడు బిడికి గ్రామాల యందు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కనుక టి సుండుపల్లెలోని పదాధికారులు, తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, గ్రామ నాయకులు అందరూ తప్పక హాజరై భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు కళ్లె రెడ్డప్ప తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని కోడూరు అరుంధతివాడలో శ్రీశ్రీశ్రీ మాతమ్మతల్లి పోతురాజు త్రిశూలం సింహవాహినం బలిపీఠం పాదాలు మరియు చండీ చాముండి ద్వారపాలకులు శిఖర కుంభ ప్రతిష్ట కార్యక్రమాలలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే కి, ఎమ్మెల్యే బృందానికి కార్యకర్తలకు మహిళలకు నాయకులకు కోడూరు అరుంధతివాడ గ్రామ పెద్దలు బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. శుక్రవారం, శనివారం రెండు రోజుల పాటు వేదపండితులచే భక్తి శ్రద్ధలతో హెూమం ప్రత్యేక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.

జీవో 117 నురద్దు చేయాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) లక్కిరెడ్డిపల్లె మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహులు మాట్లాడుతూ రీఅపోర్సనేట్‌కు సంబంధించి గతంలో ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వు 117, 128లను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్తర్వులు ఆధారంగా పని సర్దుబాటు చేయడం తగదని ఇప్పటికే ఉపాధ్యాయులు వారానికి 40 పీరియడ్లు బోధిస్తూ ఇబ్బంది పడుతున్నారని, గతంలో వారానికి 24 నుంచి 30 పీరియడ్లు ఉండేవని పీరియడ్లు పాఠ్యప్రణాళికలు తయారీ టిఎల్ఎం తయారీకి ఉపయోగ పడేదని అన్నారు. ఉపాధ్యాయుల యొక్క మానసిక స్థితి సమతల్యం చేయడానికి గతంలో వారానికి 30 పీరియడ్లో ఉండేవని విద్యా వ్యవస్థలో పనిగంటలు లెక్క కాదని పని గంటలు దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులను వేధించడం తగదని బోధన తగిన స్వేచ్ఛతో జరగాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే స్వేచ్ఛ ఉపాధ్యాయులకు ఇవ్వాలని ప్రస్తుతము అటువంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్‌లో బదిలీలు చేసి సాఫీగా జరగాల్సిన విద్యా సంవత్సరం మరలా పని సర్దుబాటుతో ఉపాధ్యాయులలో గందరగోళం ఏర్పడిందని బదిలీ పొంది ఉపాధ్యాయులు జీతం అందుకోకుండానే పని సర్దుబాటు పేరుతో గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు. గతంలో ఇచ్చిన 117 జీవో ప్రకారం సెక్షన్ లో నిర్వచనం సరిగ్గా లేదని హై స్కూలు ఫ్రీ హై స్కూల్‌లలో ప్రతి తరగతిని ఒక సెక్షన్‌గా భావించి సబ్జెక్టు టీచర్ తప్పనిసరిగా ఉండాలని విద్యా హక్కు చట్టాన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ఇన్చార్జ్ కె.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. నరసింహులు, ఆపస్ నాయకులు సుబ్బారెడ్డి, సాయిచరణ్ యాదవ్, రవిశంకర్, టేకురి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు నాగులయ్య, కోశాధికారి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సమగ్ర సర్వే పారదర్శకంగా జరగాలి: డిప్యూటి తాహశీల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జిల్లా కలెక్టర్ గిరీష ఆదేశాల మేరకు ఓటరు సమగ్ర సర్వే బిఎల్ఓ లు నిష్పక్షపాతంగా నిర్వహించాలని డిప్యూటీ తాసిల్దారు డి.అమరేశ్వరి సిబ్బందిని ఆదేశించారు. శనివారం తాహశీల్దారు కార్యాలయం పైన సమావేశ హాలులో జరిగిన బిఎల్ఓల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 27 ఆగస్టు 2023 ఆదివారం లోపు తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేయాలన్నారు.6 జనవరి 2022 వరకు ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలు,వారికి అందించిన వివరాలు తదితర పూర్తి సమాచారం సిద్ధంగా ఉంచాలన్నారు.జిల్లా అధికారులచే తనిఖీ జరుగుతుందన్నారు.చిన్న పొరపాటుకు ఆస్కారం లేకుండా ప్రజాస్వామ్య బద్ధంగా అర్హత ఉన్న వారందరికీ ఓటు హక్కును కల్పించాలన్నారు.ఆర్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ ఓటర్ ఇంటింటి సర్వే ఈ నెల 27లోపు వంద శాతం పూర్తి చేయాలని బిఎల్ఓలను ఆదేశించారు.ఎటు వంటి చేర్పులు మార్పులు ఉన్న ఇంటి వద్దే ఆన్లైన్‌లో ఓటరు ఫారం నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, బిఎల్ఓలు, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 15 లోగా ప్రభుత్వ భవనాలు పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను సెప్టెంబర్ 15 వ తేదీ లోపల పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హల్ లో పంచాయతీ రాజ్ శాఖ ఇఇలు, డిఇలు, ఏఈలతో గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ గిరీష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలపై అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అధికారులు అందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సచివాలయాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్ లు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణంలో నిర్లక్ష్యం చూపకుండా అత్యంత ప్రమాణాలతో రూపుదిద్దు కొనేటట్లు చూడాలన్నారు. భవన నిర్మాణాలకు సంబంధించి రోజురోజుకు పురోగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులను పరిశీలించాలన్నారు. అలాగే రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు, పురుగు మందులు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందజేసేందుకు సంబంధిత భవనాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో గ్రామ సచివాలయాలు 366 కు గాను 227 పూర్తి చేయడం జరిగిందని ఇంకా 139 భవనాలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. రైతు భరోసా కేంద్రాలు319 కి గాను179 పూర్తి చేయడం జరిగిందని ఇంకా 146 భవనాలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లు 212 కు గాను 97 భవనాలు పూర్తి చేయడం జరిగిందని ఇంకా 115 భవనాలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ దయాకర్ రెడ్డి, మదనపల్లె ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, రాజంపేట ఈ ఈ రామచంద్ర, పంచాయతి రాజ్ డీఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం:చింతల

విశాలాంధ్ర-పీలేరు: తమది ప్రజా ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి సంచిత స్థానాన్ని కల్పిస్తూ వారికి ప్రత్యేక స్థానాన్ని హెూదాను కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమేనని నిరుద్యోగ యువతీ యువకులకు ఏట లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామని ఇందు నిమిత్తం తమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఈ నేపథ్యంలో పీలేరులో జాబ్ మేళాను నిర్వహించి యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమదేనని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మరో మారు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభంజనం సృష్టిస్తుందని రానున్నది కూడా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన జోస్యం పలికారు అలాగే నిరుద్యోగులకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ పిల్లల్లో జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో దాదాపు 1323 మంది అభ్యర్థుల హాజరు కాక అందులో 394 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు పొందారని ఆయన తెలిపారు.మాజీ ఎమ్మెల్యే జీవీ. శ్రీనాథ్ రెడ్డి మాటలాడుతు నిరుద్యోగ యువతీ యువకులకు ఈ జాబ్ మేళాలో సువర్ణ అవకాశాలు పొందడం సంతోష దక్క విషయమని తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి ,పీలేరు ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి ఆశీస్సులతో పీలేరులో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా తెలిపారు.ఈ కార్యక్రమంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి , పీలేరు మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథరెడ్డి, ఏపీ మైనారిటీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్,జివి రాకేష్ రెడ్డి,, మాజీ ఎంపీపీ పీ కదిరి వెంకట్రమ్మ,మండల కన్వీనర్ దండు జగన్మోహనరెడ్డి, ఎంపీ పిఆర్ఓ ఉదయ్ కుమార్,వైస్ ఎంపీపీ లు హరిత వెంకటరమణ (పెద్దోడు ,ఎన్.వి.చలపతి, కంభంనరసింహారెడ్డి, షాకీర్,మునీర్, ఆనంద్,అభిద్, వివిధ కంపెనీల నిర్వాహకులు, పీలేరు ఎంపీడీఓ మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

సమర్థులైన ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు ఉంటుంది:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజంలో సమర్థులైన ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా ఎస్ టి యు అధ్యక్షులుగా ఎంపికైన పిల్లి రామకృష్ణ కు ఎమ్మెల్యే శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో అందరి సమక్షంలో శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థులతో, విద్యాశాఖ అధికారులతో మంచి సంబంధాలు కలిగి ఉండే ఎస్.టి.యు నాయకులకు గానీ, ఉపాధ్యాయులకు గానీ సమాజపరంగా మంచి గుర్తింపు ఉంటుందన్నారు.అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి,ఉప సర్పంచ్ తోట శివసాయి, బాలసుబ్రమణ్యం తదితరులు పిల్లి రామకృష్ణ ను అభినందించి ప్రశంసించారు.పిల్లి రామకృష్ణ అన్నమయ్య జిల్లా ఎస్ టి యు అధ్యక్షులుగా ఎంపికైన శుభ సందర్భంగా ఎస్ టి యు నాయకులు ఉపాధ్యాయులు మారెళ్ల నాగరాజు, పోకూరు బాలసుబ్రమణ్యం,బీదం సుబ్బరాయుడు,విక్రమవర్మ, తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - రాజంపేట: భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి శనివారం రాజంపేట పార్లమెంటు జిల్లా కలికిరికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు పెద్ద ఎత్తున గజమాలతో స్వాగతం పలకడం జరిగింది. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల పార్లమెంటు జిల్లా ఇంచార్జ్ కోతుగుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎస్. రమేష్ నాయుడు, బిజెపి సీనియర్ నాయకులు పోత్తూరు శ్రీకాంత్, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదెల శ్రీనివాసులు, బిజెపి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జెకె నాగరాజు, బిజెపి నాయకులు సాయి లోకేష్, షబ్బీర్, వినోద్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రుక్సానా హత్య కేసును సిబిఐకి అప్పగించాలి

- ఎఫ్ఐఆర్ లో మార్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: మదనపల్లె పట్టణం లో సంచలనం సృష్టించిన రుక్సానా హత్య కేసును సిబిఐ కి అప్పగించాలని పలువురు డిమాండ్ చేశారు. శనివారం మదనపల్లె ప్రెస్ క్లబ్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంగడి కృష్ణమూర్తి, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా నాయకులు కె.సోమశేఖర్, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, మదనపల్లె న్యాయవాదుల సంఘం కోశాధికారి జి.ఎన్. సురేష్ బాబు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ మదనపల్లె నాయకులు పి.శ్రీరాములు, మృతురాలు రుక్సానా మామ ఖాదర్ వల్లి తదితరులు ప్రసంగించారు. ఏదైనా కేసులో ఎఫ్ఐఆర్ ఒకసారి నమోదైన తర్వాత సవరణలు చేసుకోవచ్చు కానీ ఫిర్యాదును మార్చడం చట్ట విరుద్ధమని, రుక్సానా కేసులో ఒకే ఎఫ్ఐఆర్ లో రెండు ఫిర్యాదులు, రెండు రకాల ముద్దాయిల జాబితా ఉన్నదని వివరించారు. ఎఫ్ఐఆర్ లో మొదట 15 మంది ముద్దాయిలను చేర్చిన మదనపల్లె పోలీసులు రాజకీయ ప్రలోభాలకు తలొగ్గి రెండవ సారి అదే క్రైం నంబర్ తో ఎఫ్ఐఆర్ తయారుచేసి కొంతమంది పేర్లు తీసేసి, మరికొంత మందిని అదనంగా చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల అనుచరులను కేసునుండి తప్పించడం కోసమే ఒకే నంబర్ ఎఫ్ఐఆర్ ను రెండు సార్లు తయారుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్ ను తారుమారు చేసి, రాజకీయ ప్రలోభాలకు తలొగ్గి ముద్దాయిల పేర్లను తొలగించడం వలన కేసు నీరుగారిపోతుందనే అభద్రత పట్టణ ప్రజల్లో నెలకొన్నదని అన్నారు. దారుణమైన హత్యలో భాగస్వామ్యం ఉన్న నిందితులు శిక్ష నుండి తప్పించుకుంటే ప్రజలకు రక్షణ కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు రుక్సానా హత్య కేసులో తమ నిజాయితీని నిరూపించుకోవాలని, సిబిఐకి ఈ కేసును సిబిఐకి అప్పగించి, నిష్పక్షపాత విచారణకు సహకరించాలని డిమాండ్ చేశారు. రుక్సానా హత్య కేసును సిబిఐ విచారణ చేపట్టాలని, అందుకోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులను కూడగట్టి పోరాటం చేయాలని తీర్మానం చేశారు.

టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి, జనసేన నాయకులు

విశాలాంధ్ర -రాజంపేట: అధికార పార్టీ వైసీపీ నుండి పోలి సుబ్బారెడ్డి, జనసేన పార్టీ నుండి పత్తిపాటి కుసుమ కుమారి శనివారం విజయవాడలో చంద్ర బాబు నాయుడుని కలిసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. రాజంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వైసీపీ నాయకులు పోలి సుబ్బారెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. విజయవాడ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. వైసీపీ అధిష్టానం క్రమశిక్షణ చర్యల కారణంగా రాజంపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్గా ఉన్న పోలి సుబ్బారెడ్డి తల్లి రామ సుబ్బమ్మతో పాటు సుబ్బారెడ్డి ని కూడా సస్పెండ్ చేయడం జిల్లాలోనే పెద్ద చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో సుబ్బారెడ్డి శుక్రవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగలరాయుడుతో హుటా హుటిన సమావేశమై మంతనాలు జరిపి విజయవాడలో చంద్రబాబు నాయుడు సమక్షంలో శనివారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ విషయం నియోజక వర్గంలోనే కాక జిల్లా వ్యాప్తంగా రాజకీయ వర్గాలలో పెద్ద చర్చనీయాంశమైంది. ఆయనతో పాటు పత్తిపాటి కుసుమకుమారి తిరిగి తన సొంత గూడు అయిన టిడిపి లో చేరి కండువా కప్పుకున్నారు. సుబ్బారెడ్డి టిడిపి కండువా కప్పుకున్న కార్యక్రమంలో ఆయనతోపాటు బత్యాల చెంగల రాయుడు, రాజంపేట నియోజకవర్గంలోని ముఖ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలలో తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలి

లక్కిరెడ్డిపల్లె మండల సమావేశంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : తీవ్ర వర్షాభావ పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల సమావేశంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం స్థానిక ఎంపీడీవో సభాభవనంలో నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాఖల వారీగా మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని బి.ఎర్రగుడి, మద్దిరేవుల, కురుసూతల గ్రామాలలో తాగునీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా తాగునీటిని అందజేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. పాడీ రైతులకు పశుగ్రాసం కొరత లేకుండా చూడాలని సభ్యులు వెటర్నరీ సిబ్బందినీ కోరారు. మనబడి నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి జగనన్న ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని మండల విద్యాశాఖ వారు ప్రభుత్వ పాఠశాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సభ్యులు కోరారు. గ్రామాలలో రైతులు వేసుకున్న బోర్లకు విద్యుత్ కనెక్షన్లను అందజేసేల ఎప్పటికప్పుడు ఎస్టిమేట్లు ప్రిపేర్ చేసి మంజూరయ్యేలా చూడాలని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చొరవతో ప్రతి రైతుకు వ్యవసాయ బోరుబావుల కనెక్షన్లకు ట్రాన్స్‌ఫార్మర్లు మెటీరియల్ అందేలా చూస్తామని ఎంపీపీ సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు. భూమిలేని నిరుపేదలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టాలు ఇవ్వడానికి మొదట విడత పూర్తి చేయడంతో పాటు రెండో విడత కూడా బూమి లేని నిరుపేదల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తాసిల్దార్ ప్రజాశంకర్ రాజు తెలిపారు. గ్రామాలలో డ్వాక్రా కొత్త గ్రూపులను ఏర్పాటు చేసి గ్రూప్ సభ్యులకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను అందజేయాలని సభ్యులు ఏపిఎం నిరంజన్‌ను కోరారు. మల్చింగ్ ద్వారా సాగు చేసుకున్న పంటలకు నీటి ఎద్దడి నివారణతో పాటు నాణ్యమైన దిగబడి వస్తుందని ఉద్యాన శాఖ అధికారి నాగమణి తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఎవరైనా మొక్కలు నాటుకునే రైతులుకు ఉచితంగా ఇస్తామని సద్వినియోగం చేసుకోవాలని సిబ్బంది తెలిపారు. నాటుసారా, అక్రమ మద్యం రవాణా ఆపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర- రామసముద్రం: కాంగ్రెస్ పార్టీతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ లీలావతి శ్రీనివాస్ తెలిపారు శనివారం ఆమె రామసముద్రం మండలంలో పర్యటించారు మండల కేంద్రమైన రామసముద్రంలో ఆమె ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు వారికి పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఏ ప్రభుత్వాలు వచ్చినా పేర్లు మార్చుకొని చెప్పుకుంటున్నాయని చెప్పారు. నియోజకవర్గ మండల స్థాయిలో పార్టీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలలోనూ పోటీకి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదని తెలిపారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ కులాలు తమ పార్టీకి ఎప్పుడు అండగా ఉంటారన్నారు కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి భాష సురేందర్ రెడ్డి గంగిరెడ్డి ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో ఆలయాలు కిటకిట

విశాలాంధ్ర- గాలివీడు: ఒండవ శనివారం సందర్భంగా మండలంలోని పలు దేవాలయాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించు కున్నాయి.ముఖ్యంగా గాలివీడు పట్టణం పెద్దూరు బ్రాహ్మణ వీధిలో కొలువైవున్న దక్షిణ ముఖ ఆంజనేయస్వామి ఆలయంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఉదయం నుండే ఆంజనేయ స్వామి దర్శనార్థం భక్తులు బారులు తీరారు.అర్చకులు ఆనంద్ ఆచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు.కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాదాపు 400 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే అరవీడు ఆంజనేయ స్వామి ఆలయంలో నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా,బురుజుపల్లి-1 రామాలయంలో విగ్రహప్రతిష్ఠ మోహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గండిమడుగు ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అర్హులైన వారికి ఓటర్ నమోదు చేయాలి

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని 13 గ్రామపంచాయతీ పరిధిలోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటర్ నమోదు చేయాలని రామాపురం తాసిల్దార్ అరవింద్ కిషోర్ బి ఎల్ ఓ లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బిఎల్వోలు ఆయా గ్రామాలలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను గుర్తించి వారి నుంచి దరఖాస్తులు తీసుకొని నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఓటర్ లిస్టులో ఎవరైనా మృతి చెంది ఉంటే వారి పేరును తొలగించాలన్నారు. ఓటర్ జాబితాలో ఉండి కొత్తగా వివాహమే వెళ్లిపోయిన వారిని గుర్తించి వారి పేరు ను ఓటర్ జాబితా నుంచి తొలగించాలన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో బిఎల్వోలు అక్రమాలు జరిగినట్టు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. త్వరగా ఓటర్ నమోదు చేయాలని ఆయన సూచించారు.

ఆర్థులకు అన్నదానం గొప్ప వరం

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని ఆడపూరు నందు వెలసిన ముక్తి కనుమ వద్ద ఉన్న పరిపూర్ణ సత్సంగ ఆశ్రమం నందు శనివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కడప వాస్తవ్యుడైన గాదిరాజు రామచంద్రుడు వసంత దంపతులు వారి పితృ దేవతల పేరున అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దానాలలో కల్లా అన్నదానం గొప్పదని అన్నారు. అనంతరం ఆశ్రమంలోని పలు దేవాలయాలను సందర్శించినట్లు తెలిపారు. కొండల మధ్య ఆశ్రమం నెలకొల్పి ఆర్థులకు అన్నదానంతో పాటు వస్త్రదానం, కంటి ఆపరేషన్లు, కాళ్ళ ఆపరేషన్లు సంస్థ ద్వారా నిర్వాహకులు నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. దాతలు మరింత ముందుకు వచ్చి ఆశ్రమ అభివృద్ధికి తోడ్పాటునందించి ఆర్థులకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షుడు చొక్కరాజు రవీంద్రరాజు, డైరెక్టర్ కె.దేవకుమారి, నిర్వాహకులు లలితమ్మ, శ్రీనువాసరాజు, పెంచలయ్య, రామాంజనేయులు, ఈశ్వర్ పాల్గొన్నారు.

గుడికి ఆవు వితరణ

విశాలాంధ్ర-సుండుపల్లె : గడియారం కృష్ణ సంయుక్త నాల్గవ పుట్టినరోజు సందర్భంగా వారి నానమ్మ గడియారం సీతా మహాలక్ష్మి సుండుపల్లి శివాలయానికి గుజరాత్ గిరి ఆవును వితరణ అందజేశారు. సుండుపల్లి విరూపాక్ష స్వామికి అభిషేకం చేయించి ఆవును దేవాలయం సంబంధించిన గోశాలకు తరలించారు. పుట్టినరోజు సందర్భంగా ఆవును ప్రధానం చేయడం చాలా సంతోషకరమని నిర్వాహకులు తెలిపారు.

పాస్ పోర్ట్ పోయినది

అన్నమయ్య (జిల్లా), రాజంపేట, DBN పల్లి, Near సాయిబాబా టెంపుల్, డోర్ నెంబర్ 4/3-7, లో నివాసం ఉన్నటువంటి షేక్ ఖాజామొద్దీన్ S/o గులాం దస్తగిరి అయిన నేను డిబియన్ పల్లి ఇంటి నుండి రాజంపేట పాత బస్టాండ్ కు వెళ్లి పాస్ పోర్ట్ జిరాక్స్ చేసుకొని ద్విచక్ర వాహనంలో ఇంటికి వెళుతుండగా పాత బస్టాండ్ సమీపంలోని మార్గమధ్యంలో నా ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయింది. చుట్టుపక్కల ఎంత వెతికిన నా ఒరిజినల్ పాస్ పోర్ట్ దొరకలేదు.నా పాస్పోర్ట్ నెంబర్ :- J5392421. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగలరని మనవి. **ఫోన్ నెంబర్ 7659899029.**

సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు:గూడూరు.
H.M.O.P. No. 178/2022

నాగెళ్ళ వరప్రసాద్ -పిటిషనర్/వాది

మరియు

నాగెళ్ళ సుమలత @ మావిళ్ళ పల్లి సుమలత -రెస్పాండెంట్/ప్రతివాది

To
నాగెళ్ళ సుమలత @ మావిళ్ళ పల్లి సుమలత W/o వరప్రసాద్ సర్వెంట్‌మైడ్, కువైట్. C/o సుబ్బరాయుడు R/o రాఘవరాజపురం మజరా గంగరాజపురం గ్రామం, రైల్వేకోడూరు మండలం, అన్నమయ్య జిల్లా.

పై కోర్టులో పిటిషనర్ నాగెళ్ళ వరప్రసాద్ రెస్పాండెంట్ అయిన నాగెళ్ళ సుమలత @ మావిళ్ళ పల్లి సుమలతపై విడాకుల పిటిషన్ దాఖలు చేయగా నోటీసు నిమిత్తం తేది.15.09.2023కి వాయిదా వేయబడి ఉన్నది. కావున రెస్పాండెంట్ అయిన నాగెళ్ళ సుమలత ఆరోజు ఉదయం 10.30ని.లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసి వున్నది. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

ఇట్లు
ఓంకారం వెంకటరాజు
సి. ధనంజయ నాయుడు
అడ్వకేట్స్, నెల్లూరు,

పిలేరులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-పీలేరు: పిలేరులోని కావలి పల్లి లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ను మరియు వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాలను శనివారం అన్నమయ్య జిల్లా డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్: కొండయ్య ఆకస్మికంగా తనిఖీనిర్వహించారు.ఈసందర్భంగా డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో హాజరైన రోగుల వివరాలు సంబంధించిన డి.ఈ.ఓ లు ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని,నిర్దేశించిన అన్నిరకాల మందులు ప్రోటోకాల్ ప్రకారం అందుబాటులో ఉంచుకోవాలని,ఓ.పి.సేవలు పూర్తి ఐన తర్వాత మధ్యాహ్నం ఆ గ్రామంలో మంచానికి పరిమిత మైన రోగులు, మరియు హై రిస్క్ గర్భవతుల ఇళ్లను సిబ్బంది తో, మందులతో వెళ్లి సందర్శించి చికిత్స అందించాలని సూచించారు.ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం యొక్క రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ పరిశీలిం చారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును తనిఖీ చేశారు .సమస్యాత్మక గర్భిణీల సేవలు తనిఖీ చేసి హైరిస్క్ తల్లి నుండి ఆరోగ్యవంతమైన "తల్లి ,బిడ్డ"ను ఆసిస్తూ మెరుగైన సేవల్లో భాగంగా తల్లిబిడ్డ సేవాల్ని ఇంటినుండి ఆసుపత్రికిఅక్కడనుండి ఇంటికి సుఖ ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిన విషయం ప్రతి లబ్ధిదారులు గుర్తించాలని గర్భిణీలకు ఆరోగ్య సిబ్బందికి డాక్టర్ కొండయ్య వివరించారు. ఈకార్యక్రమంలో తలపుల పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, సి.హెచ్.ఓ.నారాయణ ,పర్యవేక్షకులు కుసుమ,ఏ. భార్గవి,సి.హెచ్.ఓ.అయేషా ఆశా కార్యకర్తలు 104 సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ పేద ప్రజల ఆరోగ్యానికే ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-పీలేరు: ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం లో షుగర్,బి.పి,థైరాయిడ్ ,క్యాన్సర్,గుండె జబ్బులు కాదులను గుర్తించాలని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి మరియు పీలేరు నియోజకవర్గ నోడల్ అధికారి మరియు జిల్లా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నోడల్ అధికారి డాక్టర్ లోకవర్ధన్ అన్నారు...గ్రామీణ పేద ప్రజల ఆరోగ్యాని కేఫ్యామిలీడాక్టర్కార్యక్రమం రాష్ట్రప్రభుత్వంప్రారంభించింది .శనివారం పీలేరు మండలము లోని యల్లమంద క్రాస్ లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహన ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ ప్రతీ పౌరుడికి హెల్త్ ఐ డి నెంబర్ ఇస్తున్నామని ఈ, ఐ డి ఆధార్ తో లింక్ చేయడం జరుగుతుంది అన్నారు.ఈ హెల్త్ ఐ. డి.(ఆ.భ.కార్డ్) తో దేశంలో ఎక్కడైనా మన హెల్త్ రికార్డ్ లో డేటా చెక్ చెసుకో వచ్చని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ యాప్ లో వివరాలు అన్నీ కుటుంబాల వారీగా అప్డేట్ చేయడం జరుగుతుంది అన్నారు.105 రకాల మందులు,14 రకాల పరీక్షలు, గుండెకు సంబంధించి ఈ.సి.జి.పరీక్షలు కూడా అందుబాటులో ఉంచామన్నారు.గ్రామ ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం గురించి తెలిసే విదంగా సచివాలయంలో వైద్యులు, సి.హెచ్.ఓ, ఆరోగ్య కార్యదర్శి, ఆశాకార్యకర్త ల పేర్లు, వారి ఫోన్ నంబర్స్,పేర్లు అన్నీ కనిపించే విదంగా చార్ట్ డిస్ప్లే చేయడం జరుగుతున్నదని అన్నారు. అనంతరం గర్భవతులు తో మాట్లాడి వారికి అందుచున్న సేవలపై వారిని అడిగితెలుసుకున్నారు. మధ్యాహ్నం 1.00 గం సమయానికి మొత్తం 64 మంది కి చికిత్స లు నిర్వహించారుఅనంతరం ఈకార్యక్రమంలో తలపుల పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, ,ఆరోగ్య పర్యవేక్షకులు కుసుమ,,ఎమ్.ఎల్.హెచ్.పి/సి.హెచ్.ఓ., ఏ. ఎన్.ఎమ్ భార్గవి ఆశాకార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాధాకృష్ణ సాంబశివ ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేణు గోపాల్ రెడ్డి, గాలిచంద్ర సలీం భాష డిమాండ్ కోరారు. శనివారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏపీ భవణ నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 నుంచి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ వెంటనే విడుదల చేయాలని, ఈ ప్రభుత్వం ఏర్పాడినప్పటి నుంచి భవన నిర్మాణ కార్మికుల ను చిన్న చూపు చూడడమే కాకుండా సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేసిందన్నారు. జీవో నెంబర్ 17 ద్వారా కొట్లాది రూపాయలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వాడుకోవడం జరిగిందన్నారు. సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వాడాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వేణు గోపాల్ రెడ్డి, గాలిచంద్ర, సలీం భాష, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో చిరు వ్యాపారి మృతి

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లె మండల పరిధిలోని కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి రోడ్డు వారి పల్లి సమీపంలో అప్పడాలు ,వడియాల చిరు వ్యాపారి శేఖర్ (61) కారు ఢీకొని శనివారం మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం టి రంగంపేటకు చెందిన శేఖర్ వడియాలు, అప్పలాలు ద్విచక్ర వాహనంలో వేసుకొని నంద్యాల వరకు వెళ్లేవారని తెలిపారు. వ్యాపారం ముగించుకుని తిరుగు ప్రయాణంలో వెళుతుండగా రోడ్డువారిపల్లె వద్దకు రాగానే తిరుపతి వైపు నుంచి ఎదురుగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఆయన మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలి : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో బ్యాంకుల వారీగా ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ బ్యాంక్ మేనేజర్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధ్యక్షతన బ్యాంకర్లతో డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డిఎల్ ఆర్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని అందుకు సంబంధించి అర్హత పొందిన లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రవేశపెట్టిన "పిఎంఈజిపి, పిఎంఏవై, స్టాండప్ ఇండియా, జగనన్న తోడు, పథకాలకు సంబంధించి అర్హత ఉన్నవారికి, యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా అవకాశం కల్పించాలన్నారు. జిల్లాలో స్టాండప్ ఇండియా పథకం లక్ష్య సాధన కోసం పూర్తి స్థాయి సహకారం అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ముద్ర స్కీము ద్వారా అర్హులయిన వారందరికీ అందాల్సిన రుణాలను అందించడంలో బ్యాంకర్లు లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధకం, చేనేత తదితర రంగాలపై దృష్టి సారించి జిల్లా ఆర్థిక ప్రగతికి దోహదపడాలన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల పథకాలను అర్హులయిన లబ్దిదారులకు అందేలా బ్యాంకు అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను పిఎంఈజీపి ద్వారా 243 యూనిట్లకు గాను189 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా 2023-24 జిల్లా క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ నాగరాజ, డిఆర్ డిఎ పిడి సత్యనారాయణ, వివిధ బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమను కరుణించని నైరుతి రుతుపవనాలు

మరో మారు కరువు కోరల్లో రాయలసీమ - తక్షణ చర్యలు చేపట్టకపోతే ఆందోళన తప్పదు

రాయలసీమ నేటిపారుల ప్రాజెక్టుల పూర్తికి నిధులు నికర జలాలు సాధనకై ఉద్యమం : సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్య కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమలో నీటి పారుదలా ప్రాజక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించి కరువు నుండి శాశ్వతంగా విముక్తి చేసి తన తండ్రి ఆశయాలను నెరవేరుస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలనలో ఒక్క ప్రాజక్టు కూడా పూర్తి చేసి అదనంగా ఒక్క ఎకరా ఆయకట్టుకు నీరు అందించలేకపోయారు. రాయలసీమ ప్రాజక్టులు పూర్తి చేయకపోగా కేంద్రంలో ఉన్న బిజెపి రాయలసీమ రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడు తున్నా పల్లెత్తు మాట మాట్లాడటం లేదు. వ్యక్తిగత ప్రయోజనాలకోసం రాయలసీమ ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నాడు. స్వాతంత్ర్యానికి పూర్వం ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి భాష ప్రాతిపదికన రాష్ట్రాల సాధనకోసం సాగిన ఆంధ్ర రాష్ట్రసాధనోద్యమంలో రాయలసీమ ప్రజానీకం పాల్గొనాలంటే రాయలసీమకు రాష్ట్ర రాజధాని, కృష్ణానీటి కేటాయింపుల్లో ప్రాధాన్యత కల్పించాలని 1937లో పెద్దమనుషులు చేసుకున్న శ్రీబాగ్ ఒడంబడిక అమలుకు నోచుకోలేదు. 1951లో కృష్ణా - పెన్నార్ ప్రాజెక్టు అనుమానాలు, అపోహలతో అటకెక్కించబడింది, 1953లో కర్నూలు ఏర్పాటయిన రాష్ట్ర రాజధాని 1956లో హైదరాబాద్కు మార్చబడింది, బళ్ళారి కర్ణాటకలో కలవడం వల్ల తుంగభద్ర జలాశయాన్ని కోల్పోయాము. నీటి వివాదాలపై ఏర్పాటయిన భచావత్ ట్రిబ్యునల్ వల్ల నికర జలాలు కోల్పోయాము, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వల్ల మిగులు జలాలు కూడా కోల్పోయే ప్రమాధం ఏర్పడింది. హక్కులు, అవకాశాలను కోల్పోయిన దగాపడ్డ, వెనకబడ్డ రాయలసీమలో తగినంత వర్షపాతం నమోదు కావడం లేదు. ఏడాదికేడాది కరువు పీడిత మండలాల సంఖ్య పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. అనంతపురం జిల్లాలో ఇప్పటికే సాగుభూమి పంటలకు నోచుకోక ఎడారిఛాయలు అలుముకుంటున్నాయి. వేసవి ఆరంభంలోనే భూగర్భజలాలు గణనీయంగా పడిపోయి గ్రామ సీమలు త్రాగడానికి నీళ్ళులేక పశువులకు మేతలేక కబేళాలకు తరలిపోతున్నాయి. రైతాంగం గ్రామాలు విడిచి కొచ్చిన్, ముంబై, చెన్నై, గల్ఫ్ దేశాలకు వలసపోతున్నారు. చేసిన అప్పులు తీర్చలేక అధికవడ్డీవ్యాపారుల వేదింపులు తాలలేక అవమానభారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాయలసీమకు మశ్చిమాన తుంగభద్ర, ఉత్తరాన కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ పారుతుంటే కళ్ళారా చూస్తూ నీటిని వినియోగించుకోలేని స్థితిలో ఉన్నాము. ఏ ప్రాంతమయినా నీళ్ళు ఉంటే - అభివృద్ధి, అభివృద్ధి ఉంటే - సంస్కృతి అన్న సత్యాన్ని ప్రజానికానికి తెలయజేసి దగాపడ్డ వెనకబడ్డ కరువుసీమకు కృష్ణా జిలాల మళ్లింపే ఏకైక శరణ్యమని నిశ్చయించుకుని భారత కమ్యూని స్టు పార్టీ నేతృత్వంలో 1970 - 1990 రెండు దశాబ్దాల పాటు చేపట్టిన వీరోచిత పోరాటాలకు నాటి పాలక ప్రభుత్వాలు నీటి పారుదల ప్రాజక్టులకు శంఖుస్థాపన చేశారు. 38 టియంసిల సామర్ధ్యంతో 3లక్షల 25వేల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించాలన్న లక్ష్యంతో 1988 నవంబరు 19న గాలేరు నగరి సుజల ప్రవంతికి, 40 టియంసిల సామర్ధ్యంతో 6.02లక్షల ఎకరాలకు సాగునీరు, 33లక్షల మందికి త్రాగునీరు అందించేందుకు 1989లో హంద్రీనీవా, 59 టియంసిల సామర్థ్యంతో 5లక్షల 75 వేల ఎకరాలకు సాగునీరు, నీకు 1983 ఏప్రిల్ 27న తెలుగుగంగ ప్రాజక్టు, కృష్ణానీటిలో 39.9 టియంసిలు నికర జలాలు కలిగిన కె.సి కెనాల్ చివరి ఆయకట్టు స్థిరీకరణకోసం 2008లో డిసెంబర్ 23న 2. 95 టియంసిల సామర్ధ్యంతో రాజోలి, 0.80 టియంసిల జొలదరాశికి శంఖుస్థాపన చేయబడ్డాయి కానీ నిధుల కేటాయింపుల్లోపాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజక్టులు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల అంచనావ్యయం అమాంతం పెరిగిపోవడమే కాకుండా 2000 సం.రం వరకూ అమలులో ఉన్న భచావత్ ట్రిబ్యునల్ కేటాయింపుల్లో నికర జలాలకు నోచుకోలేకపోయాయి. నీటి పారుదలా ప్రాజక్టులపై మరోమారు ఉద్యమానికి రాయలసీమ రైతాంగం పూనుకోవడంతో ప్రాజక్ట్ పనుల్లో పురోగతి సాధించినప్పటికీ ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసి, పంటకాల్వల ద్వారా ఆయకట్టను అభివృద్ధి చేయడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయి. 2004లో మరోసారి నీటి వివాధాలపై ఏర్పాటయిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మిగులు జాలలను కూడా లెక్కగట్టి రాయలసీమ నీటిపారుదల ప్రాజక్టులపై మరణశాసనం చేసింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుపై మన రాష్ట్రం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటీషన్ విచారణలో ఉండగానే బచావత్ ట్రిబ్యునల్ తీర్పుకు విరుద్ధంగా కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన ఎగువ భద్ర ప్రాజక్టు ఎత్తిపోతల పథకానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ హోదా కల్పించడంతో పాటు ప్రస్తుత కేంద్ర బడ్జెట్ కేటాయింపులు చేసి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు యధావిధిగా అమలు చేయాలని కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసి సీమ పట్ల బిజెపి వైఖరి బయటపెట్టింది. కృష్ణానీటిలో 75% నీటి లభ్యత ఆధారంగా మొత్తం 2130 టియంసిలుగా లెక్కగట్టి కె.సి కెనాల్కు 39.9 టియంసిలు, తుంగభద్ర లో లెవెల్ కెనాలు 29.5 టియంసిలు, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ కు 32.5 టియంసిలు, భైరవాని తిప్ప 4.9 టియంసిలు, గాజుల దిన్నె 2.0 టియంసిలు, మైనర్ ఇర్రిగేషన్కు 13.9 టియంసిలు మొత్తం 122.7 టియంసిలు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాష్ట్రానికి కేటాయించిన నీటిలో కె.సి కెనాల్ ఆధునీకరణ ద్వారా 11 టియంసిలు, పునరుత్పత్తి ద్వారా 8 టియంసిలు కలిపి మొత్తం 19 టియంసిలు శ్రీశైలం కుడి కాల్వ (ఎస్.ఆర్.బి.సి)కి కేటాయించింది. తుంగభద్ర నుండి కె.సి కెనాలు రావాల్సిన 10 టియంసిలు పెన్నా అహోబిళం (పి.ఏ.బి.ఆర్) కు కేటాయించి అందుకు బదులుగా శ్రీశైలం నుండి 10 టియంసిలు పోతిరెడ్డిపాడు ద్వారా చివరి ఆయకట్టుకు అందించాలని సర్దుబాటు చేసింది. చెన్నై త్రాగునీటి వాటా క్రింద ఉమ్మడి రాష్ట్ర వాటాగా 5 టియంసిలు కేటాయించింది. నిర్మాణంలో ఉన్న గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, వెలిగొండ ప్రాజక్టులను విస్మరించి, మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్కు కల్పించింది. ఆ కాస్త వెసులు బాటును బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కాలరాస్తూ తీర్పునిచ్చింది. ట్రిబ్యునల్స్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయానికి గురైన రాయలసీమ నీటి అవసరాలు తీరాలంటే గోదావరి నదీజలాలు కృష్ణాకు మళ్లించాలని అందుకోసం పోలవరం పూర్తిస్థాయి నీటిమట్టంతో పూర్తి చేసి కృష్ణా డెల్టా అయకట్టును స్థిరీకరించి శ్రీశైలం నీటిని పూర్తిగా రాయలసీమ వాడుకునే సర్దుబాటు చేయాలని అడుగుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నాయి. ఒక వైపు కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలు ఎగువన అనుమతుల్లేని అక్రమ ఎత్తిపోతల పథకాలతో నీటిని తోడేస్తూ తమకు కేటాయించిన నీటిని పూర్తిగా వాడుకున్న తరువాతే దిగువకు విడుదల చేసేందుకు అనుమతించాలని డిమాండ్ చేస్తున్నాయి. శ్రీశైలం కనీస నీటిమట్టం 854 అడుగులకు వస్తే కాని రాయలసీమకు నీటిని తరలించే ముఖద్వారం పోతిరెడ్డిపాడుకు నీరందదు, శ్రీశైలం కనీసనీటిట్టం 834 అడుగులకు రాకముందే విద్యుత్ అవసరాల పేరుతో అటు తెలంగాణా, ఇటు ఏపి ప్రభుత్వాలు నీటిని తోడేసుకుపోతున్నాయి. తుంగ భద్ర హెచ్ఎల్సి, ఎల్ఎల్‌ఎ నుండి రావాల్సిన నికర జలాలు, శ్రీశైలం నుండి రావాల్సిన నికర జలాలు రావడమే గగణంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో మిగులు జలాలు అందుతాయన్న గ్యారెంటీ నేటి పాలక ప్రభుత్వాలు కల్పించడంలేదు. రాయలసీమ ప్రాజెక్టుల నీటి అవసరాలకు తగ్గట్టు నిర్మాణం లేదని అందుకోసం చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం అవరోదాలతో అర్థాంతరంగా ఆగిపోయింది. రాయలసీమ ప్రజల చిరకాల కాంక్ష సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల నిర్మాణం ఆచరణలో నిర్మాణానికి నోచుకోవడంలేదు అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు నికరజలాలు సాధనే లక్ష్యంగా ఉద్యమానికి సమాజం అవుతున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే సి బాదుల్లా, బందేల ఓబయ్య ఎస్కే మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాధార పంటలపై అవగాహన

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని గోపగుడిపల్లి గ్రామం గొల్లపల్లిలో శనివారం ఎమ్. నరసింహ రాజు వర్షాధార పంటగా సాగు చేసిన వేరుశనగ పంట 60 రోజుల వయసుతో ఉండగా, వర్షాభావ పరిస్థితుల వలన పంట వాడుతుంటే 2% యూరియా ద్రావణం పిచికారి చేయించి రైతులకు అవగాహన కల్గించినట్లు మండల వ్యవసాయ అధికారి నాగమణి తెలిపారు. రైతులు ప్రస్తుతం నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన ఎక్కడైనా వేరుశనగ పంట వాడిపోతు వుంటే రైతులు వెంటనే 2% యూరియా ద్రావణం తయారు చేసుకొని పంట పై పిచికారి చేసుకుంటే ఆకులను తడిగా వుంచటం ద్వారా వెంటనే పంట వాడి పోకుండా 7 నుండి 10 రోజుల వరకు పంటను కాపాడుకోవచ్చుననీ అన్నారు. ఈ లోగా వర్షం వస్తే పంట పూర్తిగా నష్ట పోకుండా వుంతుందని అన్నారు. 2% యూరియా ద్రావణం తయారీ విధానం 20 గ్రాముల యూరియా ను ఒక లీటర్ నీటిలో కలిపితే వచ్చే ద్రావణం 2% యూరియా అని రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో రైతు బరోసా సిబ్బంది బి. శ్రీకాంత్, ఏ. అశోక్,రైతులు పాల్గొన్నారు.

అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంబించిన మడితాటి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలో సుద్దమళ్ళ పల్లె రోడ్డు మార్గంలో నున్న పంచముక ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి సేవా సమితి అద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో మడితాటి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. వీరికి ఆలయ కమిటి సభ్యులు ఘనస్వాగతం పలికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు .అనంతరం వారిని దుస్సాలవతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరిలో భక్తీ బావం పెంపొందిన్చుకోవలన్నారు .ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆలయ కమిటి సభ్యులకు తెలియజేశారు ..

ట్రాన్సఫార్మర్ మధ్యలో ఇరుక్కున్న పోలీసు వాహనం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పోలీసు స్టేషన్ కు చెందిన పోలీసులు శనివారం పట్టణంలోని మదనపల్లి రోడ్డులో వున్న ఓ హెూటల్ వద్ద పోలీసు వాహనాన్ని (టాటా సుమో) పార్క్ చేసి భోజనం కోసం హెూటల్‌లోకి వెళ్లారు. అదే సమ యంలో వాహనం హ్యాండ్ బ్రేక్ ఫెయిల్ కావడం తో అదుపుతప్పి ఎదురుగా వున్న స్కూల్ బోర్డ్ ను ఢీ కొనడమే కాకుండా పక్కనే వున్న విద్యుత్ ట్రాన్ఫార్మర్ ప్రదేశం మధ్యలో ఇరుక్కుంది. ఈ ప్రదేశం నిత్యం రద్దీ ప్రాంతం కావున ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అక్కడున్న వారు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం వాహనాన్ని సురక్షితంగా బయటకు తీయడం జరిగింది.

28న పి.ఈ.టి,పి.డిలకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశాలు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా పరిధిలోని పి.ఈ.టి, పి.డి. లకు ఈ నెల 28న స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం తెలిపారు. గౌరవ పాఠశాల విద్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, ఈ సంవత్సరము నుండి కాంప్లెక్స్ సమావేశాలు పి.ఈ.టి., పి.డి, లకు కూడా నిర్వహించాలని నిర్ణయించారు. అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పీ.ఈ.టి మరియు పి.డి లకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశాలు ఈనెల 28న ఉదయం 8: 45 నిమిషాల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు క్రింద తెలుపబడినటువంటి కేంద్రాలలో నియోజకవర్గాల వారీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్. పురుషోత్తం ఆదేశించారు. 1. పీలేరు నియోజకవర్గం - కోటపల్లి బాలుర ఉన్నత పాఠశాల పీలేరు. 2. మదన పల్లి నియోజకవర్గం - జడ్పీ ఉన్నత పాఠశాల మదనపల్లి. 3. తంబళ్లపల్లి నియోజకవర్గం - జడ్పీ ఉన్నత పాఠశాల అంగళ్లు. 4. రాయచోటి నియోజకవర్గం - ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేతాజీ సర్కిల్, రాయచోటి. 5. రాజంపేట నియోజకవర్గం - ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాజంపేట. 6. రైల్వే కోడూరు నియోజకవర్గం-హెచ్. ఎం.ఎంఉన్నత పాఠశాల రైల్వే కోడూరు. జిల్లాలోని అన్ని యాజమా న్యాల (ప్రైవేటు తప్ప) పి.ఈ.టి, మరియు పీ.డీలు పై సమావేశాల్లో తప్పక పాల్గొని పునశ్చ రణ తరగతులను విని వాటిని తమ తమ పాఠశాలలో అమలు అయ్యేటట్లు చేయవలెనని మరియు జిల్లా లోని అందరూ ప్రధానోపాధ్యాయులు తమ పిఈటి మరియు పీడీలు అందరినీ ఈ సమావేశంలో పాల్గొ నట్లుచేయాలనిఆదేశించడంఅయినది. పి.ఈ.టి., పి.డి, లు అందరూ క్రీడా దుస్తులు ధరించి రావాలన్నారు.

మహెూన్నత మానవతా మూర్తి మదర్‌థెరిసా

విశాలాంధ్ర-పులివెందుల: మహెూన్నత మానవతా మూర్తి మదర్‌థెరిసా అని నాగార్జున ఎక్సలెన్సు ఉన్నత పాఠశాల కరస్పాడెంటు కుమార్, స్నేహితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజులు కొనియాడారు. స్థానిక ఎక్సలెన్సు పాఠశాలలో శనివారం భారతరత్న, నోబెల్ ప్రధాత,సేవా మాతృ మూర్తి మదర్ థెరిస్సా 113 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కుమార్ మాట్లాడుతూ తోటివారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్నే త్యజించిన మహనీయురాలు. కష్టాల్లో ఉన్న వారికి వెతికి మరీ సాయం చేసిన అమ్మ మథర్ థెరిస్సా అని ఆమె సేవలను కొనియాడారు. అనంతరం 38 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా విద్యార్థులకు ఏర్పాటు నేత్రదానం పై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలలో చదువుతూ ఈ మధ్య కాలంలో మరణించి నేత్రదానం చేసిన చిన్నారి యజ్ఞ శ్రీ ఆత్మ శాంతి కోసం మౌనం పాటించి నివాళులార్పించారు. సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి రూపంలో మనిషికి చేసే అన్ని దానాలు గొప్పవే అని, కానీ కంటి చూపు లేక చీకట్లో ఉన్న వారికి, చూపు ఇచ్చి వెలుగు ప్రసాదించే బృహత్కార్యమని, మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే కార్నియా లను దానం చేసే ప్రక్రియ ను ప్రతి కుటుంబం ఒక సంప్రదాయంగా అలవరచుకుని అంధ రహిత సమాజం నిర్మాణం కొరకు నేత్రదానం పై అపోహలు వీడి అవగాహనతో నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించప్పుడు వారికి అవగాహన కల్పించి నేత్రదానం చేసేందుకు అంగీకారం తెలిపిన అనంతరం 9966509364 లేదా 9121667534 లకి సమాచారం ఇచ్చినట్లు అయితే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియాలను సేకరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో నేత్రనిధి టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల నెట్‌వర్క్ కార్యాలయంలో..

స్థానిక వికలాంగుల నెట్‌వర్క్ కార్యాలయంలో శనివారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా పులివెందుల పట్టణం పరిధిలో ఉన్న వికలాంగులు గుర్తించి వారికి ఏబీఎన్‌హెచ్‌పపీసీఎస్ అధినేత్రి భవ్య దొండ్లవాగు నిత్యవసర సరుకులు అందజేసి వారికి అన్ని విధాలుగా తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్కింగ్ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథ రెడ్డి, పులివెందుల నాయిబ్రాహ్మణ నాయకులు వెల్పుల జగన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో...

వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం నోబెల్ ప్రధాత, సేవా మాతృమూర్తి మదర్‌థెరిసా 113 జయంతి వేడకలను కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ మదర్‌థెరిసా మహెూన్నతమై మానవతా మూర్తి అన్నారు. సామాజిక సేవల్లో ప్రార్థించే పెదవులు కన్నా సాయపడే చేతులు మిన్న అని థెరాసి నిరూపించారన్నారు. కుష్టు రోగులకు శాంతినగర్, బిక్షగాళ్లకు, దేశదిమ్మర్లకుప్రేమనివాస్, అనాథలకు శిశుసదనాలు నిర్మించి దరిద్ర నారాయణుల్లో భగవంతుడిని దర్శించిన మదర్‌థెరిసా జీవితం అందరికీ ఆదర్శం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.